## విలేఖరులు కావలెను

ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణ రాష్ట్రాల వ్యాప్తంగా " శ్రీ ప్రస్థానం దినపత్రికలో " పనిచేయుటకు జిల్లా స్టాఫర్లు, సిసి ఇంచార్జులు, మండల స్థాయి పాత్రికేయులు కావలెను. సమాజంలో జరిగే ప్రతి విషయాన్ని ప్రజల ముంగిటకు తీసుకెళ్లాలనే ఆసక్తి, అనుభవం ఉన్నవారికి ప్రాధాన్యత ఉంటుంది.

**పెరుమాళ్ళ వర ప్రసాద్**

సంప్రదించవలసిన నంబర్లు

**94916 28386 85220 22029**

**Land Line No : 08517 224194**



RNI Rgd NO : 2020/80757

www.sreeprasthanam.in

# శ్రీ ప్రస్థానం

మన దేశం..మన హక్కు

తెలుగు దినపత్రిక

తెలంగాణ - శ్రీ ప్రస్థానం

Call : 8522022029, 9491628386

కర్నూలు సంపుటి : 04 సంచిక : 03 | ఆదివారం 14-04-2024 | పేజీలు :04 వెల:రూ.2.00


## 'గేమ్ ఇన్ ఇండియా'పై గేమర్లతో సమావేశం..

### ఈ గేమ్స్‌పై దృష్టిపెట్టాలన్న ప్రధాని మోదీ..



న్యూఢిల్లీ,ఏప్రిల్13 దేశంలో మోదీ చేపట్టిన విన్నూత్న కార్యక్రమాల జాబితాలో మరో రంగం కీలక స్థానం సంపాధించుకుంది. గేమర్స్?తో సమావేశం నిర్వహించడం దేశ వ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశమైంది.మోదీకి అన్నింటిపట్ల ఉన్న అభిరుచి, దార్శనికతకు ఇది తార్కాణంగా భావిస్తున్నారు టెక్కీలు. అయితే పబ్ జీ లాంటి యాక్షన్ ప్లానింగ్ గేమ్స్ పై కేంద్రం కొన్ని ఆంక్షలు విధించినటప్పటికీ వాటిని నిషేధించే దిశగా చర్యలు తీసుకోలేదు. దీనికి కారణం దేశ యువత దీనిపై చూపిస్తున్న మక్కువను మోదీ పసిగట్టారనే చెప్పాలి. యువతరం నాడిని పట్టుకోవడంలో సిద్ధహస్తులు మోదీ. అయితే అలాంటి మహోత్తర కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. భారతదేశంలోని ప్రముఖ గేమర్లతో చిట్ చాట్ నిర్వహించి వారితో మమేకం అయ్యారు. గేమింగ్ వర్సెస్ గ్యాంబ్లింగ్ అనే అంశంపై చర్చ నడిచింది. ఇందులో ఏడు మంది గేమర్స్ పాల్గొన్నారు.ఈ సమావేశం తరువాత ప్రధాని మోదీ గేమింగ్ పరిశ్రమను జీఎస్టీ పరిధిలోకి తీసుకువస్తారనే ఊహాగానాలకు తెరపడింది. మహిళా గేమర్ పబ్ జీ పై ఇచ్చిన వివరణ మోదీని బాగా అకట్టుకుంది. ఈ గేమ్ తో పాటు పలు ఆన్లైన్ గేమ్స్ విషయంలో రెగ్యులేటరీ ఫ్రేమ్‌వర్క్‌ను రూపొందించడంలో ఆమె కీలక అంశాలను పేర్కొంది. భారతదేశంలో ప్రస్తుతం గేమింగ్ పరిశ్రమ విస్తృతంగా విస్తరిస్తోంది. దీన విలువ రూ. 15,000 కోట్ల కంటే ఎక్కువగా ఉంది. ఇది రాబోయే రోజుల్లో రూ. 33,000 కోట్ల స్థాయిని దాటవచ్చని అంచానా వేసింది. దీని కోసం తాము కృషి చేస్తున్నట్లు వివరించింది. ప్రధాని మోదీని కలిసిన ప్రముఖ గేమర్‌లలో అనిమేష్ అగర్వాల్ (8బిట్‌థగ్), మిథిలేష్ పాటంకర్ (మిత్‌పాట్), పాయల్ ధరే (పాయల్ గేమింగ్), నమన్ మాథుర్ (సోల్‌మోర్టల్), గణేష్ గంగాధర్ (స్కరోస్సీ), తీర్థ మెహతాతో పాటు అన్షు బిష్త్ ఉన్నారు. వీటన్నింటితో పాటు, ప్రధాని మోడీ అనేక రకాల ఆటలను స్వయంగా ఆడి మంచి అనుభూతిని పొందారు. ఈ గేమింగ్ రూపకల్పనలో గేమింగ్ క్రియేటర్స్, గేమర్స్ ఎదుర్కొంటున్న ఇబ్బందుల గురించి కూడా అడిగారు.మోదీతో మాట్లాడుతున్న సమయంలో, గేమింగ్ పరిశ్రమకు నియంత్రణ తీసుకురావాలని ఒక గేమర్ తన అభిప్రాయాన్ని చెబుతూ ప్రధాని మోదీని కోరారు. తద్వారా నైపుణ్యం ఆధారిత గేమింగ్‌కు గుర్తింపు లభిస్తుందని తెలిపారు. అయితే, దీనిపై ప్రధాని మోదీ స్పందిస్తూ, గేమింగ్ పరిశ్రమలో నియంత్రణ తీసుకురావాల్సిన అవసరం లేదని, ఎందుకంటే అది బహిరంగంగా అభివృద్ధి చెందాలని అన్నారు. అయితే, గేమింగ్, గ్యాంబ్లింగ్‌ను విభిన్న కోణాల్లో చూడటం గురించి కూడా చర్చ జరిగింది. ఇందులో రెండు రకాల వర్గాలు ఉంటారని పేర్కొన్నారు మరో గేమర్. ఈ అంశంపై మోదీ సంచలన విషయాలు చెప్పారు. ప్రతి విషయంలోనూ జోక్యం చేసుకోవడం, నిబంధనలకు కట్టుబడి ఉండడం ప్రభుత్వ స్వభావమని అన్నారు. కానీ గేమింగ్ పరిశ్రమ ఇంకా అభివృద్ధి చెందుతోంది. ఇది దాని సొంత సృజనాత్మకమైన అంశాలను కలిగి ఉంది కాబట్టి తమ ప్రభుత్వం గేమింగ్ పరిశ్రమను నియంత్రించాలని భావించడం లేదని చెప్పారు మోదీ. బదులుగా, ఈ రంగాన్ని మరింత అభివృద్ధి చేయాలని సూచించారు.దేశంలో గేమింగ్ పరిశ్రమను ప్రోత్సహించడానికి, ప్రధాని నరేంద్ర మోడీ కూడా టాప్ గేమర్‌లతో అనేక సూచనలను పంచుకున్నారు.

## మూడు సీట్లపై తుది నిర్ణయం



హైదరాబాద్, ఏప్రిల్ 13 ,తెలంగా ణలో ప్రతిపక్ష పార్టీలు పార్లమెంట్ ఎన్నికల ప్రచారాన్ని మొదలు పెడితే కాంగ్రెస్ మాత్రం ఇంకా అభ్యర్థుల వెతుకులాటలోనే సతమతమవు తోంది. ఇప్పటికే 14 నియోజకవ ర్గాల అభ్యర్థులను ప్రకటించిన కాంగ్రెస్ ఇంకో మూడు స్థానాలను పెండింగ్?లో పెట్టింది. మూడు స్థానాల్లో హైదరాబాద్ స్థానంలో అభ్యర్థిని ప్రకటించడానికి పెద్ద ఇబ్బంది లేకపోయినా మిగతా రెండు స్థానాలపై కాంగ్రెస్ హై కమాం డ్ తర్జనభర్జన పడుతోంది. ఖమ్మం, కరీంనగర్ సెగ్మెంట్లలో ఎవరిని అభ్యర్థిగా ప్రకటించాలనే విషయం లో హస్తం నేతలు ఒక నిర్ణయానికి రాలేకపోతున్నారు. హైదరాబాద్ నుండి మైనార్టీ నేతకే టికెట్ ఇవ్వాలని కాంగ్రెస్ భావిస్తోంది. హైదరాబాద్ అభ్యర్థిగా కాంగ్రెస్ పార్టీ అలీ మస్కటి పేరును పరిశీలిస్తోంది. బీజేపీ తరపున మహిళ నేత బరిలో ఉన్న కారణంగా మైనార్టీ మహిళ నేతకు అవకాశం ఇస్తే బాగుంటుందనే చర్చ కూడా నడుస్తోంది. సుప్రీం కోర్టు అడ్వకేట్ తుబ్బుం పేరును కాంగ్రెస్ పరిశీలిస్తోంది. ఇక హైదారాబాద్ నుండి టెన్నిస్ స్టార్ సానియా మిర్జాను బరిలో దింపితే బాగుంటుందనే చర్చ కూడా నడుస్తోంది. సానియా మిర్జాను పోటీకి ఒప్పిస్తే అసదుద్దీన్ ఒవైసీని హైదరాబాద్?కే పరిమితం చేయొచ్చని కాంగ్రెస్ భావిస్తోంది.పార్లమెంట్ ఎన్నికల హడావిడి మొదలు కాకముందే కాంగ్రెస్ పార్టీలో ఖమ్మం

### ఢిల్లీకి వెళ్లనున్న రేవంత్

సీటు ఒక హాట్ టాపిక్?గా మారింది. ఉమ్మడి ఖమ్మంలో ఒక్క సీటు మినహా మిగతా అన్ని అసెంబ్లీలు కాంగ్రెస్ ఖాతాలోనే ఉన్నాయి కాబట్టి అక్కడ ఎవరు బరిలో ఉన్నా గెలుపు కాంగ్రెస్?కే అని పార్టీ నేతలు చెబుతున్నారు. ఇక బీఆర్ఎస్?కి అక్కడ ఉన్న ఏకైక ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు సైతం ఇటీవలే కాంగ్రెస్ గూటికి వచ్చిన నేపథ్యంలో ఖమ్మం కాంగ్రెస్ కంచుకోటగా మారింది. ఇక అక్కడ టికెట్ కోసం ముగ్గురు మంత్రులు పోటీ పడుతున్నారు. తన తమ్ముడికి టికెట్ ఇస్తే గెలిపించే బాధ్యత తాను తీసుకుంటానని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పార్టీ పెద్దలకి చెప్పినట్టు సమాచారం. ఇక తన సతీమణి నందినికి టికెట్ కేటాయించాల్సిం దిగా డిప్యూటీ చీఫ్ మినిస్టర్ భట్టి హై కమాండ్?కి విన్నవించినట్టు తెలుస్తోంది. ఇక మరో మంత్రి తుమ్మల సైతం తమ కుమారుడు యుగేందర్?కి ఖమ్మం సీటు ఇవ్వమని కోరారు. సీనియర్ నేత వీహెచ్, వ్యాపారవేత్త వంకాయల పాటి రాజేంద్ర ప్రసాద్ సైతం ఖమ్మం టికెట్ కోసం అధిష్ఠానాన్ని కలిశారు. అయితే సామాజిక సమీకరణలో భాగంగా ఖమ్మం టికెట్ కమ్మ సామాజిక వర్గానికి ఇస్తే బాగుంటుందనే చర్చ నడుస్తోంది. దానిలో భాగంగా నందమూరి సుహాసిని పేరు తెరపైకి వచ్చింది. ఇక పొంగులేటి వియ్యంకుడు రఘురామి రెడ్డి పేరు కూడా కాంగ్రెస్ అధిష్ఠానం పరిశీలిస్తున్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే రెడ్డి సామాజిక వర్గానికి ఆరు టికెట్లు ఇవ్వడంతో ఖమ్మం స్థానాన్ని కమ్మ లేదా బీసీలకు ఇవ్వాలనే డిమాండ్ వినిపిస్తోంది .కరీంనగర్ పార్లమెంట్ విషయంలో సైతంకాంగ్రెస్ ఒక క్లారిటీకి రాలేకపో తోంది.కరీంనగర్‌నుండిపోటీ చేయా ల్సిందిగా ఎమ్మెల్సీ జీవన్ రెడ్డిని అధిష్ఠానం కోరగా జీవన్ రెడ్డి మాత్రం తాను నిజామాబాద్ నుండి పోటీ చేస్తానని చెప్పడంతో కరీంనగర్ టికెట్ పెండింగ్?లో పడింది. ఇక ఆ స్థానం నుండి పోటీ కోసం ప్రవీణ్ రెడ్డి, వెల్చాల రాజేందర్ పేర్లు బలంగా వినిపిస్తున్నాయి. రెడ్లకి ఇవ్వాల్సిన సీట్లు ఇచ్చామని, కరీంనగర్?లో వెలమ సామాజిక వర్గానికి టికెట్ ఇస్తే బాగుంటుందని పార్టీలో కొందరు అభిప్రాయపడుతున్నారు. ఇక కరీంనగర్ పార్లమెంట్ స్థానంలో వెలమ సామాజిక వర్గానికి చెందిన ఓటర్లు ఎక్కువగా ఉంటారు కాబట్టి ఆ సామాజిక వర్గానికి చెందిన రాజేందర్ రావు పేరు బలంగా వినిపిస్తోంది. ఇక ఆ పార్లమెంట్ పరిధిలోని మంత్రులు సైతం టికెట్ ఎవరికి ఇచ్చినా తమకు అభ్యంతరం లేదని చెప్పడంతో కరీంనగర్ పార్లమెంట్ అభ్యర్థి విషయంలో నిర్ణయం తీసుకోవడం పార్టీకి తలనొప్పిగా మారింది. ఇక కరీంనగర్ పార్లమెంట్ స్థానాన్ని బీసీ నేతకు ఇస్తే బాగుంటుందని కొందరు నేతలు డిమాండ్ చేస్తున్నట్లు సమాచారం. ఆదివారం సీఈసీ మీటింగ్ ఉండే అవకాశం ఉంది. అంత కంటే ముందు హైదరాబాద్ పార్లమెంటరీ నియోజకవర్గంపై ఫోకస్ పెట్టారు రేవంత్. ఆ తరువాత సీఈసీ మీటింగ్?లో పెండింగ్?లో ఉన్న మూడు స్థానాలపై నిర్ణయం తీసుకుంటారని సమాచారం. ఈ మూడు స్థానాలు ఒకదానికి ఒకటి ముడిపడి ఉన్నట్లు హస్తం నేతలు చెబుతున్నారు. సామాజిక సమీకరణాల సర్దుబాటులో ఎవరికి టికెట్ గల్లంతు అవుతుంది.

## బిఆర్ఎస్‌కు ఓటేస్తే మూసీలో వేసినట్లే

### ప్రచారంలో కిషన్ రెడ్డి విమర్శలు



హైదరాబాద్,ఏప్రిల్13 : బీఆర్ఎస్ పార్టీకి ఓటు వేస్తే, అది మూసీ నదిలో వేసినట్టేనని కేంద్రమంత్రి, బీజేపీ సికింద్రాబాద్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి కిషన్‌రెడ్డి అన్నారు. బిఆర్ఎస్ అవినీతికి కేంద్రంగా మారడంతో ప్రజలు తిప్పికొట్టారని అన్నారు. కుటుంబ పాలనకు బిజెపి వ్యతిరేకమని అన్నారు.శనివారం గుడిమల్కాపూర్ నుంచి మెహిదీపట్నం, పద్మనాభనగర్‌లో బైక్‌ర్యాలీ రోడ్‌షోను నిర్వహించారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ మూడోసారి నరేంద్రమోదీని గెలిపించుకోవాల్సిన అవసరం ఉందని ఆయన అన్నారు. దేశ ప్రజల కోసం అహర్నిషలు కష్టపడుతున్న మహోన్నతమైన వ్యక్తి నరేంద్రమోదీ అని ఆయన కొనియాడారు. నాంపల్లి నియోజకవర్గంలో ఓట్లు చీలకుండా మనమంతా ఐక్యంగా ఉండి బీజేపీని గెలిపించుకోవాలని ఆయన పిలుపునిచ్చారు. ఆయన వెంట బీజేపీ సెంట్రల్ జిల్లా అధ్యక్షుడు గౌతమ్, జిల్లా బీజేపీ అధికార ప్రతినిధి అన్నపురం రమేశ్‌కుమార్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు రాహుల్‌చంద్ర, డివిజన్ అధ్యక్షులు ముఖేశ్, జనార్ధన్‌రావు, విజయ్, బీజేపీ నాయకులు దేవర శ్రీనివాస్, దేవర తదితరులు ఉన్నారు.



## ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి: ప్రియాంక పిలుపు

ప్రధాని ప్రసంగాలకు మోసపోకండి
ఎన్నికల్లో పోరు అసలు సమస్యలపైనే జరగాలి
నిరుద్యోగిత, ద్రవ్యోల్బణం జనం జీవితాల్లో నిజాలు
మార్పు కోసం వోటు వేయండి
ఉత్తరాఖండ్‌లో ప్రియాంక పిలుపు



రామ్‌నగర్ (ఉత్తరాఖండ్): ప్రధాని నరేంద్ర మోడీ తన ప్రసంగాల్లో ఉపయోగించే పదాలకు మోసపోవద్దని ప్రజలకు కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక గాంధీ వాద్రా శనివారం కోరారు. రానున్న లోక్‌సభ ఎన్నికల్లో మార్పు కోసం వోటు వేయాలని ప్రజలకు ప్రియాంక పిలుపు ఇచ్చారు. ఉత్తరాఖండ్ రామ్ నగర్‌లో ఎన్నికల ర్యాలీలో ప్రియాంక ప్రసంగిస్తూ, ఎన్నికల్లో పోరాడవలసింది అసలు సమస్యలపైనే గానీ శుష్క ప్రియాలపై కాదని అన్నారు. 'మోడీజీ తన ఎన్నికల ప్రసంగాలలో వాడే పదాలకు పడిపోవద్దు. మీరు వోటు వేసే ముందు గడచిన పది సంవత్సరాల్లో మోడీ ప్రభుత్వం మీ జీవితాల్లో సకారాత్మక మార్పు తెచ్చిందా అని మిమ్మల్ని మీరు నిజాయతీగా ప్రశ్నించుకోవాలి' అని ఆమె సూచించారు.అంతకంతకు పెరుగుతున్న నిరుద్యోగిత, నియంత్రణ లేని ద్రవ్యోల్బణం, పేపర్‌లీక్ కుంభకోణాలు ప్రజల జీవితాల్లో సత్యాలని, గడచిన పది సంవత్సరాలుగా అధికారంలో ఉన్నందున బిజెపి ప్రభుత్వానిదే వీటికి బాధ్యత అని ఆమె ఆరోపించారు. రిసార్ట్ రిసెప్షనిస్ట్, ఉత్తర ప్రదేశ్‌లోని ఉన్నావోకు చెందిన అంకిత భండారి హంతకులను కాపాడుతున్నది ఎవరని మోడీని జనం అడగాలి అని కూడా ప్రియాంక సూచించారు. మోడీ ప్రభుత్వం తమ వాగ్దానాలను నెరవేర్చలేదని ప్రియాంక ఆరోపిస్తూ, యువజనులకు రెండు కోట్ల ఉద్యోగాలు, ప్రతి పౌరుని బ్యాంక్ ఖాతాల్లో రూ. 15 లక్షల డిపాజిట్ వంటి వాగ్దానాలు ఇప్పటికీ నెరవేరలేదని ప్రజలకు గుర్తు చేశారు. ఓట్ల కోసం ప్రతి ఎన్నికలు బిజెపి ఉపయోగించుకుంటున్నదని కూడా ఆమె ఆరోపించారు. 'హిమాచల్ ప్రదేశ్‌లో అసెంబ్లీ ఎన్నికలకు ముందు ఆ రాష్ట్రాన్ని దేవ్‌భూమిగా మోడీ అభివర్ణించారు.కాంగ్రెస్ ఆ ఎన్నికల్లో గెలిచింది. కొన్ని నెలల తరువాత ఒక విపత్తు సంభవించినప్పుడు మోడీ ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు సహాయంగా ఒక్క పైసా కూడా విదల్చలేదు. రాష్ట్ర ప్రభుత్వం సొంత వనరుల నుంచే సహాయం అందజేసింది' అని ప్రియాంక చెప్పారు. 'దేవ్‌భూమి' పదాన్ని బిజెపి నేతలు రాజకీయ కారణాలతో ఎన్నికల ప్రసంగాల్లో ఉపయోగించారని ఆమె ఆరోపించారు. ప్రధాని 'బార్ బార్ మోడీ సర్కార్' (మళ్లీ మళ్లీ మోడీ ప్రభుత్వం) అని అంటున్నప్పుడు "ఔర్ కిత్నీ బార్ మోడీ సర్కార్' (ఇంకా ఎన్ని సార్లు మోడీ ప్రభుత్వం) అని అడుగుతున్నట్లుగా తాను భావిస్తుంటానని ప్రియాంక తెలిపారు .'త్యాగం హిందు మతంలో ఎంతో విలువైనది. సిసలైన విశ్వాసం త్యాగాల నుంచి ఉత్పన్నం అవుతుంది. నాకు త్యాగం తెలుసు. 19 ఏళ్ల యువతిగా నేను మా తండ్రి శరీర భాగాలను మా తల్లి ముందు ఉంచాను. మా హృదయాల్లో సిసలైన విశ్వాసఉన్నందున అమరుడైన మా తండ్రిని వారు అవమానించినప్పుడు మేము మౌనం వహిస్తుంటాం' అని ప్రియాంక చెప్పారు. ఆమె తండ్రి, మాజీ ప్రధాని రాజీవ్ గాంధీ1991లో హత్యకు గురయ్యారు. కాగా, లోక్‌సభ ఎన్నికలకు ముందు ఉత్తరాఖండ్‌లో ఇదే తొలి ప్రధాన ర్యాలీ.

## ఉగ్రవాదులకు రూల్స్ లేవు.. అలాగే మన స్పందనకు కూడా: మంత్రి జైశంకర్

పుణె: భారత విదేశాంగ విధానంలో 2014 నుంచి మార్పు వచ్చిందని, ఆ రీతిలోనే ఉగ్రవాద అంశాన్ని డీల్ చేసినట్లు కేంద్ర మంత్రి ఎస్ జైశంకర్ తెలిపారు. వై భారత్ మ్యాటర్స్.. ఆపర్చునిటీ ఫర్ యూత్ అండ్ పార్టిసిపేషన్ ఇన్ గ్లోబల్ సినారియో అన్న టాపిక్‌పై పుణెలో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. ఏ దేశంతో సంబంధాలను నెలకొల్పడం కష్టంగా ఉంటుందని మంత్రి ఓ ప్రశ్న వేశారు. దానికి ఆయన సమాధానం ఇస్తూ పాకిస్థాన్ అని అన్నారు. పొరుగు దేశంతో ఉన్న సంబంధాలకు మనమే కారణమని ఆయన పేర్కొన్నారు. 1947లో కాశ్మీర్‌ను పాక్ ఆక్రమించిందని, దానికి భారతీయ ఆర్మీ కౌంటర్ ఇచ్చిందని, ఆ తర్వాత దేశం ఏర్పడిందన్నారు. పాకిస్థాన్ వాడుతున్న ఉగ్రవాదం గురించి ఐక్యరాజ్యసమితిలో తొలి రోజుల్లో చెప్పలేదన్నారు.ఉగ్రవాదాన్ని ఎట్టి పరిస్థితుల్లో అంగీకరించేది లేదన్నారు. విదేశాంగ విధానంలో మార్పు గురించి అడిగిన ప్రశ్నకు బదులిస్తూ.. 50 శాతం యధావిధిగా ఉందని, మరో 50 శాతం మారినట్లు ఆయన చెప్పారు. ఉగ్రవాదం విషయంలో మార్పు చెందినట్లు ఆయన తెలిపారు. ఒకవేళ ముంబై అటాక్ లాంటి ఘటన ఇప్పుడు జరిగితే, ఒకవేళ ఆ ఘటనకు స్పందించకుంటే, అప్పుడు జరగబోయే దాడులను ఎవరు నియంత్రిస్తారని మంత్రి జైశంకర్ అన్నారు. బోర్డర్ బయట ఉన్నామని ఉగ్రవాదులు అనుకోరాదు అని, మమ్మల్ని ఎవరూ టచ్ చేయలేరన్న ఆలోచన తగదు అని, ఉగ్రవాదులు ఎటువంటి రూల్స్ లేకుండా వ్యవహరిస్తుంటారు కాబట్టి.. వాళ్లకు సమాధానం ఇవ్వాలంటే మనం కూడా రూల్స్ పాటించాల్సిన అవసరం లేదని మంత్రి తెలిపారు.



## బిజెపికి 200 సీట్లు కూడా రావు: మమతా



జల్పాయ్‌గురి: ప్రధాని నరేంద్ర మోడీ ఇస్తున్న హామీలను బూటకాలుగా పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అభివర్ణించారు. రానున్న లోక్‌సభ ఎన్నికలలో బిజెపి 200 సీట్లు కూడా గెలవలేదని టిఎంసి అధినేత్రి జోస్యం చెప్పారు. శనివారం నాడిక్కడ ఒక ఎన్నికల సభలో ఆమె ప్రసంగిస్తూ డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రచించిన దేశ రాజ్యాంగాన్ని బిజెపి నాశనం చేస్తోందని ఆరోపించారు.బెంగాల్ కోసం నరేంద్ర మోఈ ప్రభుత్వం ఏం చేసిందని ఆమె ప్రశ్నించారు. ప్రధాని మోడీ గ్యారంటీల వలలో చిక్కుకోవద్దని ఆమె ప్రజలకు పిలుపునిచ్చారు. ఇవన్నీ కేవలం బూటకాలు మాత్రమేనని ఆమె ఆరోపించారు.

శ్రీ ప్రస్థానం

సంపాదకీయం

# డేంజర్ బెల్స్ మ్రోగిస్తున్న ఏఐ

ప్రపంచంలోని చాలా దేశాల్లో ఈ ఏడాది ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. కృత్రిమ మేధ (ఏఐ) తన మొదటి ప్రధాన నైతిక పరీక్షను ఎదుర్కొనే సంవత్సరంగా ఈ 2024 ఉండబోతోంది. ఈ సంవత్సర ప్రారంభంలో బంగ్లాదేశ్, స్లొవేకియాల్లో జరిగిన ఎన్నికల్లో ప్రధాన అభ్యర్థులను దెబ్బగొట్టడానికి 'డీప్ ఫేక్'ను వాడుకున్నారు. అదే సమయంలో, జైలు నుంచే ఇమ్రాన్ ఖాన్ తన ఓటర్లకు పిలుపునివ్వడంలో కూడా జెనరేటివ్ ఏఐ సాయపడింది. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే పాత్రకు భిన్నంగా కృత్రిమ మేధను ఎలా ఉపయోగించుకోవచ్చో పాకిస్తాన్ చేసి చూపించింది. ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడానికి కృత్రిమ మేధ చాలా సాయపడగలదు. తక్కువ ఖర్చుతో, అధిక సామర్థ్యంతో అభ్యర్థులు తమ ప్రచారాన్ని నిర్వహించుకోవడంలోనూ ఇది ఎంతగానో ఉపయోగపడగలదు.రెండేళ్లుగా, కృత్రిమ మేధ (ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్?ఏఐ)... దాని ద్వారా ఉత్పన్నమైన ఉత్సాహం, అది కలిగించిన అంతరాయాలపై సాంకేతిక కథనాలు ఆధిపత్యం చలాయించాయి. కాపీరైట్, పక్షపాతం, గోప్యత, డీప్‌ఫేక్ (వ్యక్తుల వాస్తవ చిత్రాన్ని మార్చి అప్రతిష్ఠకు పాల్పడటం) వంటి నైతిక సమస్యలు ఎదురు కావడంతో, 2023 చివరి భాగంలో ఈ కథనాలు కొద్దిగా పసలేనివిగా మారిపోయాయి. ఇప్పుడు, చాలా దేశాల్లో ఎన్నికలు ముంచుకొస్తున్నాయి. ప్రజాస్వామ్యానికి సహాయపడినా లేదా దానిని నాశనం చేసినా... కృత్రిమ మేధస్సు తన మొదటి ప్రధాన నైతిక పరీక్షను ఎదుర్కొనే సంవత్సరంగా 2024 ఉండబోతోంది. భారత్, అమెరికా, బ్రిటన్, ఇండోనేషియా, ఇతర ప్రధాన ప్రజాస్వామ్య దేశాలు ఈ సంవత్సరం కీలకమైన ఎన్నికలకు వెళుతున్నాయి. జనరేటివ్ ఏఐ కంటే ముందే డీప్‌ఫేక్‌లు ఉనికిలో ఉన్నప్పటికీ ? 'సోరా', 'స్టేబుల్ డిఫ్యూజన్' వంటివి వాటి ఉత్పత్తిని ప్రజాస్వామీకరించాయి. వాటిని సులభంగా, వేగంగా, చౌకగా మార్చేశాయి.వాట్సాప్, టిక్ టోక్ మొదలైనవి అంతర్జాతీయ పంపిణీని అత్యంత సులభంగా మార్చేయడంతో సోషల్ మీడియాకు సంబంధించి శిఖరస్థాయి దశలో ఉన్నాం. బంగ్లాదేశ్, స్లొవేకియా ఈ సంవత్సరం ప్రారంభంలో ఎన్నికలకు వెళ్లాయి. ఈ సందర్భంగా చాలా డీప్‌ఫేక్‌లు వచ్చాయి. బంగ్లాదేశ్ ప్రతిపక్ష నాయకుడు పాలస్తీనియన్లకు తన మద్దతు విషయంలో సందిగ్ధంగా ఉన్నట్లు చూపటం జరిగింది. ఇది ఆ దేశంలో ఒక వినాశకరమైన వైఖరి.స్లొవేకియా ఎన్నికలలో, ఒక ప్రధాన పోటీదారు ఎన్నికల రిగ్గింగ్ గురించి, మరింత ప్రమాదకరంగా బీరు ధరను పెంచడం గురించి మాట్లాడినట్లు చూపారు. ఇది ఆయన ఓటమికి కారణమైంది. మరోవైపు అమెరికా అధ్యక్షుడు జో బైడెన్ నకిలీ వాయిస్ అమెరికా ప్రైమరీలలో ఓటు వేయవద్దని ప్రజ లను కోరింది. 2016 కేంబ్రిడ్జ్ అనలిటికా(డేటా స్కాండల్) వైఫల్యానికి చెందిన జ్ఞాపకాలు ఇంకా తాజాగా ఉన్నాయి. పెద్ద ఎన్నికలు నవిూపి స్తున్నందున ఇవి ప్రమాద ఘంటికలు మోగిస్తున్నాయి.కటకటాల్లో ఉండి కూడా, దేశవ్యాప్తంగా ప్రచారం చేయడానికి జనరేటివ్ ఏఐని ఉపయోగించుకోవడం ద్వారా, ప్రజాస్వామ్యాన్ని అణచివేశానని తనపై వచ్చిన కథనాన్ని ఇమ్రాన్ ఖాన్ వమ్ముచేయగలిగారు. తన ఓటర్లను బయటకు వచ్చి తన పార్టీకి ఓటు వేయమని ఇమ్రాన్ కోరిన దృశ్యాలను రూపొందించడానికి జనరేటివ్ ఏఐని ఉపయోగించుకున్నారు. ఇది యూట్యూబ్‌తోపాటు ఇతర ఆన్ లైన్ ఛానెళ్లలో విస్తృతంగా షేర్ అయింది. ప్రజలు ఆయన పిలుపును విని రికార్డు సంఖ్యలో బయటకు వచ్చారు. ఆయన అభ్య ర్థులకు ఆశ్చర్యకరమైన విజయాలు అందించారు. ప్రజాస్వామ్యాన్ని నాశనం చేసే పాత్రకు భిన్నంగా, కృత్రిమ మేధస్సును ఎలా ఉపయోగించుకోవచ్చో పాకిస్తాన్ చేసి చూపించింది.డీప్‌ఫేక్‌ల విధ్వంసక శక్తిని నేను తిరస్కరించడం లేదు. భారత్‌లో, ఇతర దేశాల్లోని ఎన్నికలలో చర్చను ప్రేరేపించడానికీ, కథనాలను రూపొందించడానికీ వాటిని ఉపయోగిస్తారని నేను భయ పడుతున్నాను కూడా. అయినప్పటికీ, ప్రజాస్వామ్యానికి మూల స్తంభమైన ఎన్నికల ప్రక్రియను మెరుగుపరచడానికి కృత్రిమ మేధ చాలా సాయపడగలదు. పాకిస్తాన్ ఉదాహరణ దీనికి సంబంధించి ఒక సృజనాత్మక మార్గం. ఎన్నికల్లో పారదర్శకతను, సమ్మిళితత్వాన్ని, సమర్థతను పెంపొందించడానికి కూడా ఏఐని ఉపయోగించవచ్చు.దాని అధునాతన డేటా విశ్లేషణ సామర్థ్యాలు ఎన్నికల సంబంధిత డేటాను నిజ సమయంలో పర్యవేక్షించగలవు. మోసపూరిత కార్యా చరణను సూచించే ఏవైనా అవకతవకలను ఇట్టే గుర్తించగలవు. ఏఐ అల్గారిథమ్‌లు ఓటరు నమోదులు లేదా బ్యాలెట్ సమర్పణలో అక్ర మాలకు సంబంధించిన నమూనాలను గుర్తించగలవు. ఎలక్ట్రానిక్ ఓటింగ్ సిస్టమ్‌ల భద్రతను కూడా ఏఐ మెరుగు పరుస్తుంది. అదనంగా, ప్రమాదాలను కనిపెట్టే అల్గారి థమ్‌లు... సంభవించగల సైబర్ ప్రమాదాలను గుర్తించడం లో కూడా సహాయపడతాయి.కృత్రిమ మేధతో నడిచే వ్యవస్థలు వైకల్యాలున్న ఓటర్లకు ప్రాప్యతను కూడా మెరుగుపరుస్తాయి. ఉదాహరణకు, అతిశక్తిమంతమైన వాయిస్ రికగ్నిషన్ సిస్టమ్‌లు దృష్టి లోపం సమాజంలోని అన్ని వర్గాలకు ప్రాతినిధ్యం ఉండేలా చూసేందుకు, జన సమూహాలలో ప్రజల అభిప్రాయాన్ని అంచనా వేయడానికి కూడా కృత్రిమ మేధను అన్వయించవచ్చు.ఎన్నికల నిర్వహణ లాజిస్టిక్స్ వంటివాటిని కూడా అనుకూలపర్చవచ్చు. ఖర్చులు ఆదా చేయవచ్చు. ఇది భారతదేశం వంటి పెద్ద దేశాలకు చాలా ముఖ్యమైనది. ఓటరు నమోదును, ధ్రువీ కరణను మరింత సమర్థవంతంగా చేయడంలో కృత్రిమ మేధ సహాయపడుతుంది. అర్హతను ధ్రువీకరించడానికి అవసరమైన డేటాను సరైన సమయంలో విశ్లేషించడం ద్వారా పొడవాటి క్యూలు లేకుండా చేస్తుంది.చివరగా, కృత్రిమ మేధ అనేది ద్వంద్వ వినియోగ సాంకేతికతను కలిగివున్నది. అపారమైన విధ్వంసక శక్తితో పాటు భారీ ప్రయో జనాలను ఇది కలిగి ఉంది. ఎన్నికలపై దాని ప్రతికూల ప్రభావాన్ని డీప్‌ఫేక్‌ల రూపంలో మనం చూడటానికి ప్రయత్నిస్తున్నప్పుడు, మన ప్రజాస్వామ్యాలను అది ఎలా మెరుగుపరుస్తుందో కూడా చూడాలి.

# మంత్రి కొండ సురేఖ చేసిన ఆరోపణలు అవాస్తవం



:- సునీత లక్ష్మారెడ్డి?కాంగ్రెస్ పార్టీ జెండాను 10 సంవత్సరాలుగా మోసాను?పూటకు ఒక పార్టీ మారే కొండ సురేఖ విమర్శించడం సమంజసం కాదన్నారు?కాంగ్రెస్, బిజెపి,రహస్య ఒప్పందాలు

:- ఎమ్మెల్యే సునీత రెడ్డి

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)నర్సాపూర్ పట్టణ పరిధిలోని సాయి కృష్ణ ఫంక్షన్ హాలులో శుక్రవారం రోజు జరిగిన కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల సమావేశంలో మంత్రి కొండా సురేఖ నర్సాపూర్ ఎమ్మెల్యే సునీత రెడ్డి పై చేసిన ఆరోపణలు అవాస్తవమని అన్నారు. శనివారం ఆమె నర్సాపూర్ లో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తను కాంగ్రెస్ పార్టీలో పనిచేసిన సమయంలో పార్టీ అభివృద్ధి కోసం ఎంతో కృషి చేశానని తనకు ఎలాంటి నోటీసులు జారీ చేయకుండా రెండు గంటల కాలపరిమితిలోనే కాంగ్రెస్ పార్టీ నుంచి తొలగించడం జరిగింది. కాంగ్రెస్ పార్టీలో అవమానపరిచిన తర్వాతే టిఆర్ఎస్ పార్టీలో చేయరానని అన్నారు. తను బిఆర్ఎస్ పార్టీలో చేరిన సమయంలో ఎటువంటి పార్టీ పదవి కూడా లేదని అన్నారు. మంత్రి కొండ సురేఖ తనను విమర్శించే ముందు ఎన్ని పార్టీలు మారారో ఆత్మ విమర్శన చేసుకోవాలి. బి ఆర్ ఎస్ పార్టీకి ఓటు వేస్తే బిజెపి పార్టీకి వేసినట్లు అని కాంగ్రెస్ నాయకులు విమర్శించడం సమంజసం కాదన్నారు. కాంగ్రెస్ ,బిజెపి పార్టీ లు రహస్య ఒప్పందాలు పెట్టుకున్నాయని అందువల్లే కాంగ్రెస్ పార్టీ ఇప్పటివరకు కొన్ని స్థానాల్లో అభ్యర్థులను ప్రకటించలేదు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఓడిపోయిన అభ్యర్థిని తమ పార్టీకి ఎమ్మెల్యే అని చెప్పుకోవడం సరైంది కాదనీ ఈనెల 16న చౌటకూర్ లో నిర్వహించే మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు .ఈ బహిరంగ సభకు నర్సాపూర్ నియోజకవర్గంలోని బిఆర్ఎస్ కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలిరావాలని కోరారు . ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ అశోక్ గౌడ్ వైస్ చైర్మన్ ,నహీముద్దీన్ ,మండల పార్టీ అధ్యక్షులు భోగచంద్రశేఖర్ ,నాయకులు సత్యం గౌడ్, సూరారం నరసింహులు ,ఆంజనేయులు గౌడ్ ,కొన్యాల నరసింహారెడ్డి ,రింగుల ప్రసాద్, కొండి కుమార్ ,అశోక్, పార్టీ నాయకులు, కార్యకర్తలు,తదితరులు పాల్గొన్నారు.

# ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలి

కొనుగోలు చేసిన ధాన్యాన్ని వెంటదివెంట మిల్లులకు చేర్చాలి
కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు
ఇబ్బందులు ఉంటే కంట్రోల్ రూమ్ కు సమాచారం ఇవ్వాలి
రైతులకు సూచించిన కలెక్టర్





నిజామాబాద్, ఏప్రిల్ 13 : కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం సేకరణ ప్రక్రియను వేగవంతం చేయాలని కలెక్టర్ రాజీవ్ గాంధీ హనుమంతు అధికారులకు సూచించారు. ఇందల్వాయి, తిర్మన్ పల్లి లో కొనసాగుతున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను అదనపు కలెక్టర్ కిరణ్ కుమార్ తో కలిసి కలెక్టర్ శనివారం సందర్శించారు. రైతుల సౌకర్యార్థం కేంద్రాల్లో అందుబాటులో ఉన్న సదుపాయాలను పరిశీలించారు. ధాన్యం తరలించిన రైతులను పలకరించి, కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని ఆరా తీశారు. ధాన్యానికి తరుగు ఏమైనా తీస్తున్నారా అని రైతులను ప్రశ్నించగా, అలాంటిదేమీ లేదని సమాధానం ఇచ్చారు. కొనుగోలు కేంద్రాల్లో ఏమైనా ఇబ్బందులు ఉంటే అధికారులకు తెలియచేయాలని, జిల్లా స్థాయిలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ కు, లేదా రాష్ట్ర స్థాయిలో అందుబాటులో ఉన్న టోల్ ఫ్రీ నెంబర్లు 1967 కు, 180042500333 కు ఫిర్యాదులు, సలహాలు, సూచనలు తెలియజేయవచ్చని కలెక్టర్ రైతులకు సూచించారు. కాగా, నిర్దేశిత లక్ష్యానికి అనుగుణంగా ధాన్యం సేకరణ జరిగేలా ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలని అధికారులకు సూచించారు. రైతులు ధాన్యం తీసుకువచ్చిన వెంటనే తూకం జరిపించాలని, సేకరించిన ధాన్యాన్ని వెంటదివెంట లారీలలో లోడ్ చేయించి రైస్ మిల్లులకు తరలించాలని ఆదేశించారు. కేంద్రాల వద్ద సరిపడా సంఖ్యలో హమాలీలు సేవలందించేలా ఏర్పాట్లు ఉండాలని, రైస్ మిల్లుల వద్ద కూడా ధాన్యం లోడ్ లతో కూడిన లారీలు నిలిచి ఉండకుండా ఎప్పటికప్పుడు ధాన్యం నిల్వలను దిగుమతి చేసుకునేలా పకడ్బందీ పర్యవేక్షణ జరపాలన్నారు. అకాల వర్షాలు కురుస్తున్నందున ధాన్యం తరలింపులో జాప్యానికి తావులేకుండా చూడాలని, వాతావరణం అనుకూలించిన వెంటనే సాయంత్రం సమయాలలోనూ ధాన్యం నిల్వలు లిఫ్టింగ్ జరిగేలా చూడాలన్నారు. కొనుగోలు కేంద్రాలలో సరిపడా టార్పాలిన్లు, గన్నీ బ్యాగులు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు తీసుకోవాలని హితవు పలికారు. అకాల వర్షాలను చూసి రైతులు ఎలాంటి ఆందోళనకు గురి కాకుండా ధాన్యాన్ని కొనుగోలు కేంద్రాలకు తరలించాలని, ప్రభుత్వం ప్రకటించిన మేరకు పూర్తి స్థాయిలో మద్దతు ధర చెల్లించడం జరుగుతుందని కలెక్టర్ భరోసా కల్పించారు. తొందరపడి దళారులను ఆశ్రయించి నష్టపోవద్దని తెలిపారు. వర్షాల వల్ల ధాన్యం తడిచిపోకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కాగా, వాతావరణ పరిస్థితుల గురించి రైతులకు ఎప్పటికప్పుడు సమాచారం అందిస్తూ ముందస్తుగానే వారిని అప్రమత్తం చేయాలని, తద్వారా ఆరబోసిన ధాన్యం తడవకుండా వారు జాగ్రత్తలు చేపట్టేందుకు వీలుంటుందని అధికారులకు సూచించారు. జిల్లా వ్యాప్తంగా ప్రస్తుత సీజన్ లో 466 కొనుగోలు కేంద్రాల ద్వారా వరి ధాన్యం సేకరణ జరుపుతున్నామని, ఎక్కడ కూడా తరుగు, కడ్తా వంటివి లేకుండా గట్టి చర్యలు చేపట్టడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. కేంద్రాలలో రైతులకు అవసరమైన అన్ని సదుపాయాలూ అందుబాటులో ఉంచామని, ఎక్కడైనా ఇబ్బందులు ఎదురైతే రైతులు నేరుగా జిల్లా అధికారుల దృష్టికి తేవచ్చని, జిల్లా స్థాయిలోని కంట్రోల్ రూమ్, టోల్ ఫ్రీ నెంబర్ కు ఫిర్యాదు చేయవచ్చని సూచించారు. ధాన్యం సేకరణ ప్రక్రియలో క్షేత్రస్థాయి సిబ్బంది మొదలుకుని అధికారుల వరకు ప్రతి ఒక్కరూ బాధ్యతాయుతంగా వ్యవహరించాలని అన్నారు. కలెక్టర్ వెంట డీసీఓ ఎన్.శ్రీనివాస్ రావు, డీఎస్ఓ చంద్ర ప్రకాష్, సివిల్ సప్లైస్ డీ.ఎం జగదీశ్ తదితరులు ఉన్నారు.

# కనీస మద్దతు ధర కల్పించాలి..



తక్కువ ధరకు ధాన్యం కొంటే చర్యలు తీసుకుంటాం..
రైతులను ఇబ్బంది పెట్టవద్దు..
టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలి..
ధాన్యం తడవకుండా జాగ్రత్తలు తీసుకోవాలి..
ఏ సమస్య ఉన్నా తమ దృష్టికి తీసుకురండి..
జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి
మల్యాపూర్, .బద్దిపల్లిలో ధాన్యం కొనుగోలు కేంద్రాల పరిశీలన



కరీంనగర్ ఏప్రిల్ 13:రైతులను ఎలాంటి ఇబ్బంది పెట్టకుండా నిర్వాహకులు ధాన్యాన్ని కొనుగోలు చేయాలని జిల్లా కలెక్టర్ పమేలా సత్పతి ఆదేశించారు. కచ్చితంగా ధాన్యాన్ని కనీస మద్దతు ధరతో కొనుగోలు చేయాలని సూచించారు. శనివారం కొత్తపల్లి మండలం మల్కాపూర్, బద్దిపెల్లి గ్రామాల్లో డీసీఎంఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను జిల్లా కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా ఇప్పటి వరకు ఎన్ని క్వింటాళ్ల ధాన్యం కేంద్రాలకు వచ్చింది.. ఆయా సెంటర్ల పరిధిలో ఎంత మంది రైతులు ఉన్నారు.. ఇంకా ఎన్ని క్వింటాళ్ల ధాన్యం రానుంది.. అన్ని సౌకర్యాలు కల్పించారా.. అని అధికారులను జిల్లా కలెక్టర్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. వరి ధాన్యం తేమ శాతాన్ని స్వయంగా పరిశీలించారు. సరైన తేమశాతం వచ్చేలా ధాన్యాన్ని ఆరబెట్టాలని రైతులకు సూచించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ అధికారులు నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ధాన్యాన్ని కొనుగోలు చేయాలని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో తరుగు, తేమ శాతం పేరిట ధాన్యానికి ఎలాంటి కోత విధించకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. రైస్ మిల్లర్లు సైతం ధాన్యం విషయంలో ఎలాంటి ఇబ్బందులు పెట్టవద్దని పేర్కొన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ఎలాంటి సమస్యలు ఉన్నా రైతులు తమ దృష్టికి తీసుకువస్తే వాటి పరిష్కారానికి కృషి చేస్తామని కలెక్టర్ తెలిపారు. కేంద్రాల్లో అన్ని వసతులు కల్పించాలని ప్యాడీ క్లీనర్లు, టార్పాలిన్లు అందుబాటులో ఉంచాలని సూచించారు. అధికారులు హమాలీలు, రైతుల కోసం తాగునీరు, విశ్రాంతి తీసుకునేందుకు నీడ వసతి కల్పించాలని పేర్కొన్నారు. ఒకవేళ వర్షం కురిస్తే ధాన్యం తడవకుండా ప్రత్యేక చర్యలు తీసుకోవాలని తెలిపారు. కొనుగోలు కేంద్రాలతో పాటు రైస్ మిల్లర్లకు నాణ్యమైన గన్నీ బాగులు అందించాలని సూచించారు. రైతులు కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని పేర్కొన్నారు.

# కొండ సురేఖ విమర్శించడం సరికాదు

:- ఎమ్మెల్యే సునీత రెడ్డి



నర్సాపూర్ (ప్రస్థానంన్యూస్)నర్సాపూర్ పట్టణ పరిధిలోని సాయి ఫంక్షన్ హాలులో శుక్రవారం రోజు జరిగిన కార్యకర్తల సమావేశంలో మంత్రి కొండా సురేఖ తనపై చేసిన అనుచిత వ్యాఖ్యలు సరికాదు. దయ్యాలు వేదాలు వల్లించే తరహాలో కొండ సురేఖ మాటలు ఉన్నాయి, గతంలో తను ఎన్ని పార్టీలు మారారు గుర్తు చేసుకోవాలి. వైఎస్ఆర్సిపి,బీఆర్ఎస్, తర్వాత కాంగ్రెస్ పార్టీలో చేరిన మంత్రి కొండా సురేఖ తనను విమర్శించడం సరికాదు. 10 సం" కాంగ్రెస్ పార్టీ జెండాను మోసాను అని, కాంగ్రెస్ పార్టీ కష్ట కాలంలో ఉన్నప్పుడు తాను సేవలు చేసినందుకుగాను ఏలాంటి నోటీస్ ఇవ్వకుండా తనను పార్టీలో నుండి తొలగించారంటూ తెలియజేశారు. తన సుదీర్ఘ రాజకీయ ప్రయాణంలో తనకు ఇంతవరకు వేలెత్తి ఎవరూ చూపలేదు, ప్రధానమంత్రి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒకే వేదికపై బడాబాయ్ చోటాభై అనుకుంటూ పొత్తులు ఏర్పాటు చేసుకోలేదా.. కాంగ్రెస్ బిజెపి అంతర్గతంగా మైత్రి కొనసాగిస్తూ, బీఆర్ఎస్ పై బురద జల్లడం సరికాదు. బిజెపి ప్రకటించిన ఎంపీ స్థానాల్లో కాంగ్రెస్ ఎంపీ స్థానాలు ప్రకటించకపోవడం అంతర్గత మైత్రి కాదా బిఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి వెంకటరామిరెడ్డి కలెక్టర్గా కొనసాగినప్పుడు ఏలాంటి అవినీతి ఆరోపణ లేదు. ప్రోటోకాల్ పాటించకుండా కాంగ్రెస్ నాయకులు అవహేళన చేస్తున్నారు, కాంగ్రెస్ నుండి ఓడిపోయిన ఎమ్మెల్యే అభ్యర్థి ప్రభుత్వ కార్యక్రమాలు చేయడం సరికాదు. బీఆర్ఎస్ పార్టీ నుండి గెలుపొంది ఎమ్మెల్యేగా గెలిచాను, ఓడిపోయిన అభ్యర్థిని ఏ రకంగా ఎమ్మెల్యే అంటూ ప్రస్తావిస్తారు. నర్సాపూర్ మున్సిపల్ చైర్మన్ దుర్గాప్ప గారి అశోక్ గౌడ్, నర్సాపూర్ మండల అధ్యక్షుడు శేఖర్, వైస్ చైర్మన్ నాయిముద్దీన్, నరసింహారెడ్డి ,సత్యం గౌడ్ మాజీ సర్పంచ్ శ్రీనివాస్ గౌడ్, సూరారం నర్సింలు, జ్ఞానేశ్వర్ కొండి కుమార్ , మహమ్మద్ నాగరాజు గౌడ్, శ్రవణ్ కుమార్, రింగుల ప్రసాద్ , మద్దూర్ అశోక్ టిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య




నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)చెట్టుకు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నా ఘటన దంతాన్ పల్లి గ్రామంలో చోటుచేసుకుంది. మెదక్ జిల్లా సోంపేట మండలం దంతాన్ పల్లి గ్రామానికి చెందిన చీమల ఎల్లం ఈనెల 10వ తేదీ నాడు కూలి పని కోసం వెళ్లిన ఎల్లం తిరిగి ఇంటికి రాలేదు. శనివారము దంతాలపల్లి గ్రామ శివారులో మృతదేహం కనిపించడంతో కుటుంబీకులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. జీవితం పై విరక్తి చెంది ఆత్మహత్య చేసుకున్నట్టు భార్య యాదమ్మ ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేశారు.

# ఆలయ నిర్మాణానికి విరాళం అందజేత

:- వాల్దాస్ మల్లేష్ గౌడ్ప్రతి ఒక్కరూ దైవభక్తిని అలవాటు చేసుకోవాలి?
మానసిక ప్రశాంతత సుఖవంతమైన జీవితాన్ని గడుపుతారు?
బిజెపి నాయకుడు వాల్దాస్ రాధా మల్లేష్ గౌడ్

నర్సాపూర్ (ప్రస్థానం న్యూస్)మెదక్ జిల్లా కౌడిపల్లి మండల్ ముట్రాజ్పల్లి గ్రామంలో నూతనంగా నిర్మిస్తున్న హనుమాన్ దేవాలయానికి బిజెపి నాయకుడు వాల్ దాస్ రాధా మల్లేష్ గౌడ్ 10వేల రూపాయలు విరాళంగా అందజేశారు. సందర్భంగా మల్లేష్ గౌడ్ మాట్లాడుతూ ప్రతి ఒక్కరూ దైవ భక్తిని అలవాటు చేసుకోవాలి తద్వారా మనశ్శాంతిని పొందుతారని, రోజువారి నిర్వహించే పనుల్లో విజయవంతంగా ముందుకు పోయే అవకాశం ఉంటుందన్నారు. దేవుడి ఆశీస్సులతో మానసిక ప్రశాంతతతో ప్రతి ఒక్కరూ సుఖవంతమైన జీవితాన్ని గడపాలని ఆయన ఆకాంక్షించారు. హనుమాన్ ఆశీస్సులతో అందరూ సుఖ సంతోషాలతో జీవించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ముట్రాజ్ పల్లి ఆలయ కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# సినీ ప్రస్థానం



## సగానికి తగ్గించినా అమ్మడిని పట్టించుకోవట్లేదా..?

టాలీవుడ్ లో లక్కు కలిసి వచ్చినా కూడా దాన్ని నిలబెట్టుకోలేని హీరోయిన్ ఎవరంటే అది బెంగుళూరు భామ కృతి శెట్టినే అని చెప్పాలి. తొలి సినిమా ఉప్పెనతోనే 100 కోట్లు దక్కించుకున్న కృతి శెట్టి ఆ తర్వాత చేయడానికి ఏడు ఎనిమిది సినిమాలు చేసినా వాటిలో రెండంటే రెండే సినిమాలు సక్సెస్ అయ్యాయి. మిగతా సినిమాలన్నీ కూడా కృతి సినిమాల లెక్క కోసమే తప్ప ఆమె కెరీర్ కు ఎలాంటి హెల్ప్ అవ్వలేదు. ఉప్పెన క్రేజ్ తో వచ్చిన ఆఫర్లన్నీ చకచకా చేస్తూ వచ్చిన బేబమ్మ ఇప్పుడు చేతిలో అవకాశాలు లేక ఖాళీ అయ్యింది. నోరా ఫతేహి ఏడాది గ్యాప్ తర్వాత శర్వానంద్ తో మనమే సినిమా ఛాన్స్ అందుకుంది కృతి శెట్టి. అయితే తెలుగులో ఛాన్సులు లేకపోయినా మలయాళంలో టోవినో థామస్ తో ఛాన్స్ అందుకుంది. కోలీవుడ్ లో కూడా జయం రవి హీరోగా వస్తున్న జినీ సినిమాలో కృతి నటిస్తుంది. ఆ రెండు సినిమాలు హిట్ పడితే కృతి శెట్టికి అక్కడ క్రేజ్ పెరిగే అవకాశం ఉంటుంది. అయితే తనకు ఫస్ట్ హిట్ ఇచ్చిన టాలీవుడ్ లో మాత్రం కృతికి పెద్దగా అవకాశాలు రావట్లేదు. కృతి శెట్టి మాత్రం టాలీవుడ్ లో ఛాన్సుల కోసం ఎదురుచూస్తుంది. ఇక్కడ సినిమా అంటే రెమ్యునరేషన్ సగం తగ్గించడానికి కూడా రెడీ అనేస్తుంది అమ్మడు అని



కూడా టాక్ ఉంది . మొదటి సినిమాకు 50 లక్షల లోపే రెమ్యునరేషన్ అందుకున్న కృతి ఉప్పెన హిట్ తర్వాత కోటి దాకా అందుకుంది. వరుస సినిమాలతో ఆమెకు కూడా కోటిన్నర రెండు కోట్ల దాకా రెమ్యునరేషన్ ఇచ్చారు. కానీ ఇప్పుడు రెమ్యునరేషన్ గురించి కాదు ముందు ఒక్క మంచి ఛాన్స్ ఇస్తే చాలు అనేస్తుందట అమ్మడు. ఈమధ్య తన ఫోటో షూట్స్ చూస్తుంటే ఇన్నాళ్లు తను కాదని చెప్పిన గ్లామర్ సైడ్ కూడా ఓకే అంటూ గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్టు ఉంది. మనమే సినిమా సక్సెస్ అయితే కృతి టాలీవుడ్ కెరీర్ గాడిన పడే అవకాశం ఉంది. శర్వానంద్ చేతుల్లోనే బేబమ్మ భవిష్యత్తు ఉంది. కృతి మాత్రం ఇతర భాషల్లో ఎలా ఉన్నా తెలుగులో మాత్రం మళ్లీ తిరిగి ఫాం లోకి రావాలని గట్టి ప్రయత్నాలు చేస్తుంది. మరి ఆ ఛాన్స్ ఎవరిస్తారు.. ఏ సినిమాతో అమ్మడు క్రేజ్ తెచ్చుకుంటుందో చూడాలి.

## హార్దిక్ పాండ్యాపై అనుమానం.. మాజీ పేసర్ సంచలన వ్యాఖ్యలు

ముంబై ఇండియన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యా గురించి న్యూజిలాండ్ మాజీ క్రికెటర్, కామెంటేటర్ సైమన్ డౌల్ సంచలన వ్యాఖ్యలు చేశాడు. పాండ్యా ఏదో ఇబ్బందితో బాధ పడుతున్నాడని..అయినా ఆ విషయాన్ని మాత్రం బయటపెట్టడం లేదని అభిప్రాయపడ్డాడు.కావాలనే తన సమస్య గురించి అతడు దాచిపెడుతున్నట్లు కనిపిస్తోందని



సైమన్ డౌల్ చెప్పుకొచ్చాడు. కాగా ఐపీఎల్-2024 సందర్భంగా ముంబై ఇండియన్స్ కెప్టెన్‌గా కొత్త ప్రయాణం మొదలుపెట్టిన హార్దిక్ పాండ్యాకు ఆరంభంలోనే ఎదురుదెబ్బలు తగిలాయి. హేళనలు.. విమర్శల వర్షంఓవైపు రోహిత్ శర్మపై కెప్టెన్‌గా వేటుకు పాండ్యానే కారణమని ముంబై అభిమానులు అతడిని పెద్ద ఎత్తున ట్రోల్ చేయగా.. మరోవైపు హ్యాట్రిక్ పరాజయాల కారణంగా పాండ్యాపై విమర్శలు వెల్లువెత్తాయి. అంతేకాదు వరల్డ్‌క్లాస్ పేసర్ జస్‌ప్రీత్ బుమ్రాను కాదని.. తొలి మ్యాచ్‌లో తానే బౌలింగ్ అటాక్ ఆరంభించడం కూడా పాండ్యాపై విమర్శలకు కారణమైంది.అయితే, తర్వాత ఈ పేస్ ఆల్‌రౌండర్ పంథా మార్చాడు. బౌలింగ్ చేయడం కంటే బ్యాటింగ్ చేయడంపైనే ఎక్కువ దృష్టి సారించాడు. ఈ క్రమంలో వరుసగా రెండు విజయాలు అందుకుని విమర్శకులకు సమాధానం ఇచ్చాడు.పాండ్యా తీరుపై అనుమానందిలా ఉంటే.. హార్దిక్ పాండ్యా ఎక్కువ ఓవర్లు బౌలింగ్ చేయకపోవడాన్ని ప్రస్తావిస్తూ కివీస్ మాజీ పేసర్ సైమన్ డౌల్ అనుమానం వ్యక్తం చేశాడు.

## 'రామాయణం' పైనే ఎందుకు మనసుపడ్డాడు?

రాకింగ్ స్టార్ యష్ అకస్మాత్తుగా 'రామాయణం'కి సహనిర్మాతగా మారాడు. తాను రామాయణం లాంటి పురాణేతిహాస కథకు బాగా కనెక్టయి ఉన్నానని, ప్రజలకు ఇలాంటి కథల్ని డెప్త్ తో చూపించాలని భావించానని సహనిర్మాత హోదాలో యష్ వ్యాఖ్యానించారు. అతడు ఆస్కార్ విన్నింగ్ పాపులర్ వీఎఫ్ఎక్స్ కంపెనీ యజమాని అయిన నమిత్ మల్హోత్రాతో కలిసి నితీష్ తివారీ రామాయణం చిత్రానికి సహనిర్మాతగా మారినట్టు నిన్ననే ప్రకటించారు. నోరా ఫతేహి అయితే యష్ ఇంత సడెన్ గా ఈ పురాణేతిహాసంపై అంత పెద్ద ప్రకటన ఎందుకు చేయాల్సి వచ్చింది? అంటూ గుసగుస మొదలైంది. ఇంతకుముందు ప్రభాస్- ఓంరౌత్ ఆదిపురుష్ లాంటి భారీ ప్రయత్నం చేస్తున్న క్రమంలోను యష్ తనకు రామాయణంలో నటించాలనుందనే విషయాన్ని బయటపెట్టలేదు. కానీ ఆదిపురుష్ ఫ్లాపయ్యాక, నితీష్ రామాయణంలో చోటు దక్కాక.. ఇప్పుడు యష్ ఈ పురాణేతిహాస కథతో రామాయణం సినిమాలో నటించాలని భావిస్తున్నట్టు తెలిపాడు. భారతీయ పురాణేతిహాసాన్ని ప్రపంచ వేదికపై ఉంచడమే తన లక్ష్యమని అన్నాడు. నితీష్ తివారీ రామాయణం కోసం.. తాను ఎందుకు సహ నిర్మాతగా వ్యవహరిస్తున్నాననే విషయంపై యష్ ఇప్పుడు చెప్పిన విషయం నిజంగానే ఆసక్తిని కలిగించింది. ఇలాంటి భారీ చిత్రాన్ని తీయాలంటే బడ్జెట్లు సమకూర్చడం చిన్న విషయం కాదు. అందుకే చాలా కాలంగా వేచి చూసి ఇప్పుడు ప్రయత్నిస్తున్నామని కూడా యష్ అన్నారు. యష్ మాన్‌స్టర్ మైండ్ క్రియేషన్స్ బ్యానర్ ని నితీష్ రామాయణం కోసం ఇన్వాల్వ్ చేసాడు. యష్ ఈ ప్రాజెక్ట్‌ను ఎందుకు సహ-నిర్మాతగా



చేయాలనుకుంటున్నాడో వెరైటీతో ఇంటర్వ్యూలో మాట్లాడుతూ ఆసక్తికర విషయాలను తెలిపాడు. రామాయణాన్ని ప్రపంచంతో పంచుకోవాలని: రామాయణం గురించి మనందరికి బాగా తెలుసు. అయినా ఇంకా ఇంకా తెలుసుకునేందుకు దానిలో చాలా ఉంది. అందుకే లోతైన పరిజ్ఞానంతో ఒక అద్భుత దృశ్యకావ్యాన్ని అందించాలని అనుకున్నాను అని యష్ అన్నారు. రామాయణంతో నేను ఘాడంగా కనెక్టయ్యి ఉన్నానని కూడా తెలిపాడు. ప్రజాసమూహానికి నచ్చేలా ప్రపంచవ్యాప్తంగా ఆడియెన్ మెచ్చేలా ఒక గొప్ప దృశ్యకావ్యాన్ని నేను అందించాలనుకుంటున్నాను అని కూడా యష్ అన్నారు. యష్ ప్రత్యేకించి రామాయణంపైనే ఎందుకు ఫోకస్ చేసాడు? అంటే దానికి కారణం ఈ సబ్జెక్ట్ కి ఉన్న యూనివర్శల్ కనెక్టివిటీ అని అంగీకరించాలి. ఇది వర్కవుట్ అయితే ప్రపంచవ్యాప్తంగా ఉన్న మార్కెట్లన్నిటా సినిమాని ఆడించవచ్చు. వరల్డ్ వైడ్ మార్కెట్ ని గ్రాబ్ చేయొచ్చనేది యష్ ఆలోచన. సరైన సమయంలో సరైన కాన్సెప్టుపై ఒక నిర్మాతగా పెట్టుబడులు పెట్టేందుకు యష్ తన సంపదల్ని సద్వినియోగపరుస్తున్నాడని భావించాలి.నిజానికి నితేష్ తివారీ రామాయణంలో యష్ రావణాసురుడి పాత్రలో నటిస్తున్నాడని ఇంతవరకూ ప్రకటించనే లేదు. మేకర్స్ ఇంకా ఈ చిత్రం గురించి అధికారిక ప్రకటన చేయలేదు. ఇందులో తారాగణం, టెక్నీషియన్ల గురించి కూడా వెల్లడించలేదు. అయితే ఈ సినిమాలో శ్రీరాముడిగా రణబీర్ కపూర్, సీతగా సాయి పల్లవి, హనుమంతుడిగా సన్నీ డియోల్ నటిస్తారని ప్రచారం జరుగుతోంది. రణబీర్ ఇప్పటికే ప్రాజెక్ట్ కోసం శిక్షణను ప్రారంభించాడు. వర్కవుట్లు చేసి యానిమల్ కోసం పెరిగిన బరువు తగ్గడంపై దృష్టి సారించాడు. త్వరలోనే సెట్స్ కి వెళతాడు. రామాయణం సెట్స్ నుండి లారా దత్తా, అరుణ్ గోవిల్ చిత్రాలు ఇటీవల లీక్ అయ్యాయి. తాజా సమాచారం మేరకు.. సంగీత స్వరకర్తలు ఒఖీ రెహమాన్, హన్స్ జిమ్మర్ ఈ చిత్రం కోసం పని చేస్తున్నారని తెలిసింది. ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రోజున చిత్ర బృందం అధికారికంగా ఈ మూవీని ప్రకటించే అవకాశం ఉంది.

## 45 కోట్ల కొత్త ఇంటికి మారుతున్న స్టార్ హీరోయిన్

కొన్ని వరస డిజాస్టర్లతో పూజా హెగ్డే కెరీర్ రేస్ ముగిసింది అనుకుంటుండగానే, అటు ఉత్తరాది, ఇటు దక్షిణాది రెండు చోట్లా అవకాశాల పరంగా పుంజుకుంటున్న తీరు ఆశ్చర్యం కలిగించింది. పూజా వరస చిత్రాలకు సంతకాలు చేసింది. భారీగా అడ్వాన్సులు పారితోషికాలు అందుకుంటోంది.



అంతేకాదు బ్యాక్ టు బ్యాక్ రిలీజ్‌లతో ఈ ఏడాది అభిమానులను అలరించనుంది. ఇప్పుడు షాహిద్ సరసన 'దేవా' లాంటి క్రేజీ చిత్రంలో నటిస్తోంది. ఈ బిజీ సమయంలోనే పూజా హెగ్డే తన కొత్త ఇంట్లోకి మారబోతున్నారని తెలిసింది. సముద్రానికి ఎదురుగా ఉన్న 4,000 చదరపు అడుగుల విస్తీర్ణం ఉన్న అపార్ట్ మెంట్ లోకి దిగుతోంది. దీని ఖరీదు 45 కోట్లు. ఈ కొత్త ఆస్తి ముంబైలోని బాంద్రా ప్రాంతంలో ఉంది. బాంద్రా అనగానే బాలీవుడ్ అగ్ర తారలంతా కొలువుండే చోటు అని వెంటనే గుర్తిస్తారు. అలాంటి చోట తన స్టాటస్ ని చూపించేందుకు పూజా ప్రయత్నిస్తోంది. నోరా ఫతేహి ఇక ఈ ఇంటికి ఇంటీరియర్ సహా డిజైనింగ్ పరంగా వరల్డ్ క్లాస్ లో వర్కవుట్ చేస్తోందని సమాచారం. ఒక సోర్స్ ప్రకారం..పూజా హెగ్డే 4,000 చదరపు అడుగుల విస్తీర్ణంలో విశాలమైన సీఫేసింగ్ అపార్ట్ మెంట్ లోకి మారుతున్నారు. అద్భుతమైన విజువల్ బ్యూటీ ఉన్న ఇల్లు ఇది. అన్ని విధాలా సౌకర్యవంతమైన ప్రదేశంలో ఇది ఉంది. అంతకుముందు పూజ గోవాకు వెకేషన్‌కు వెళ్లింది. గోవా నుంచి వరుస ఫోటోషూట్లను ఇన్ స్టాలో షేర్ చేయగా ఇవి.. 26.6 మిలియన్ల మంది ఫాలోవర్స్‌ను అలరించాయి. పూజా పూల్ సైడ్ ట్రీట్ అభిమానుల హృదయాలను తాకింది. పూజా కెరీర్ మ్యాటర్ కి వస్తే... షాహిద్ తో 'దేవా' కాకుండా సాంకి అనే చిత్రంతోను బిజీగా ఉంది. మూడు ప్రధాన దక్షిణ భారత సినిమాల్లో నటిస్తోంది.

## జంక్ ఫుడ్ మరియు స్మోకింగ్ గుండెపోటు ప్రమాదాన్ని పెంచుతుందా?నిపుణులు చెప్పే వాస్తవాలు ఇవి..

ప్రస్తుత కాలంలో చిన్న, పెద్దా ఇలా అన్ని వయసుల వారిలోనూ జంక్ ఫుడ్ మోజు కనిపిస్తోంది. జంక్ ఫుడ్ ఎక్కువగా తినడం వల్ల అనేక ఆరోగ్య సమస్యలను ఎదుర్కోవల్సి వస్తుంది. ఇదే కాకుండా, పెద్ద సంఖ్యలో ప్రజలు ధూమపానం చేయడం మనం మన చుట్టు పక్కల చూస్తూ ఉంటాం. ధూమపానం ఆరోగ్యానికి కూడా చాలా ప్రమాదకరం. అలాగే అధిక కొవ్వు, అధిక ఉప్పు, అధిక చక్కెర లేదా ప్రాసెస్ చేసిన ఆహారాన్ని తీసుకోవడం నేరుగా ధమనులలో ఫలకం ఏర్పడటానికి దోహదం చేస్తుంది. ఈ ఫలకం మీ శరీరం అంతటా రక్త ప్రవాహాన్ని అడ్డుకుంటుంది మరియు పరిమితం చేస్తుంది, ఫలితంగా గుండె జబ్బులు, గుండెపోటు మరియు స్ట్రోక్ వచ్చే ప్రమాదం చాలా ఎక్కువ.ప్రస్తుతం గుండె జబ్బుల



కేసులు వేగంగా పెరుగుతుండటంతో యువత కూడా వీటి బారిన పడుతున్నారు. జంక్ ఫుడ్ మరియు ధూమపానం గుండెపోటుకు కారణమవుతుందా? ఈ ప్రశ్న మీ మదిలో కూడా మెదులుతున్నట్లయితే, నిపుణుల నుండి దాని గురించి మరింత సమాచారంతో వాస్తవాన్ని ఈ కథనంలో తెలుసుకుందాం..నిపుణుల అభిప్రాయం ప్రకారం న్యూ ఢిల్లీలోని అపోలో హాస్పిటల్ సీనియర్ కార్డియాలజిస్ట్ డాక్టర్ వనితా అరోరా అభిప్రాయం ప్రకారం, ఈ మధ్యకాలంలో జంక్ ఫుడ్స్ తినేవారి సంఖ్య బాగా పెరిగింది. జంక్ ఫుడ్‌లో కొలెస్ట్రాల్ మరియు ట్రైగ్లిజరైడ్స్ పరిమాణం చాలా ఎక్కువగా ఉంటుంది, ఇవి గుండెకు ప్రమాదకరం. ధూమపానం గురించి మాట్లాడుతూ, ఇది గుండె మరియు ఊపిరితిత్తులకు ప్రాణాంతకం. ధూమపానం హృదయ ధమనుల గోడను దెబ్బతీస్తుంది, ఇది గుండెకు రక్త సరఫరాను నిలిపివేస్తుంది మరియు రక్తం గడ్డకట్టడానికి దారితీస్తుంది. ఇది గుండెపోటుకు కారణం కావచ్చు. సాధారణ భాషలో, జంక్ ఫుడ్ మరియు ధూమపానం రెండూ గుండె ఆరోగ్యానికి ప్రమాదకరమని చెప్పవచ్చు.మహిళల ఆరోగ్యానికి ప్రమాధకరంగా పొంచి ఉన్న ఈ సమస్యల గురించి తప్పక తెలుసుకోండి..ప్రాణాలను కాపాడుకోండి..మహిళల ఆరోగ్యానికి ప్రమాధకరంగా పొంచి ఉన్న ఈ సమస్యల గురించి తప్పక తెలుసుకోండి..ప్రాణాలను కాపాడుకోండి.గుండె జబ్బులకు అతి పెద్ద కారణంనేటి కాలంలో గుండె జబ్బుల రోగులు వేగంగా పెరుగుతున్నారని డాక్టర్ వనితా అరోరా చెప్పారు. షాకింగ్ విషయం ఏంటంటే.. యువత కూడా దీని బారిన పడుతున్నారు. అధిక ఒత్తిడి, రక్తపోటు, మధుమేహం, అధిక లిపిడ్‌లు, కుటుంబ చరిత్ర, ఊబకాయం, పడక ఆహారపు అలవాట్లు మరియు అతి తక్కువ శారీరక శ్రమతో కూడిన జీవనశైలి గుండె జబ్బులకు ప్రధాన కారణంగా మారుతోంది. ఇది కాకుండా, ధూమపానం, కాలుష్యం వంటి అనేక ఇతర అంశాలు కూడా గుండె జబ్బులకు కారణమవుతాయి.పురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్-రోబోటిక్ సర్జరీనీతీ సెక్స్ తో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చుపురుషుల్లో ప్రొస్టేట్ క్యాన్సర్-రోబోటిక్ సర్జరీనీతీ సెక్స్ తో క్యాన్సర్ ప్రమాదాన్ని తగ్గించవచ్చుగుండె జబ్బులకు ఫాస్ట్ ఫుడ్స్ కారణమా:ఫాస్ట్ ఫుడ్ అనుకూలమైన, చవకైన భోజన ఎంపికగా అనిపించవచ్చు,

## ఈ స్టైల్ తో డేంజరే శర్వా..

టాలీవుడ్ ఇండస్ట్రీలో రాముడు మంచి బాలుడు అనే మాట చాలా తక్కువ మంది హీరోలకు సెట్ అవుతుంది. ఇక అలాంటివారిలో శర్వానంద్ కూడా టాప్ లిస్టులో ఉంటాడు అని చెప్పవచ్చు. శర్వా ఎలాంటి సినిమా చేసిన కూడా ఫ్యామిలీ ఆడియన్స్ ఇష్టపడే విధంగా జాగ్రత్తలు తీసుకుంటూ ఉంటాడు. అయితే అతను కెరీర్ మొత్తంలో కథలు మారుతున్నా క్యారెక్టర్ విషయంలో అంతగా కొత్తగా ఏమి హైలెట్ కావడం లేదు. మంచి నటుడే కానీ ఘాటు లేని చేపకూరలా క్యారెక్టర్ లు ఉంటున్నాయనే కామెంట్స్ వస్తున్నాయి. ఒకే రకమైన పద్ధతిలో వెళ్లడం కూడా అతని కెరీర్ స్థాయి మరో లెవల్ ను దాటడం లేదు. నోరా ఫతేహి నిన్నా మొన్న వచ్చిన హీరోలు కూడా సాఫ్ట్ లవ్ స్టోరీ లు కాకుండా లోకల్ కంటెంట్ మాస్ ఎలిమెంట్స్ ఉండే విధంగా కథలను సెలెక్ట్ చేసుకుంటూ బాక్స్ ఆఫీస్ వద్ద మంచి సక్సెస్ అందుకుంటున్నారు. ఇటీవల విశ్వక్ గామి కూడా అందుకు ఒక ఉదాహరణగా చెప్పుకోవచ్చు. ఇక నిఖిల్ కార్తికేయ లాంటి సినిమాలతోనే తన కెరీర్ రేంజ్ ను పెంచుకున్నాడు. ప్రస్తుతం కూడా అతను స్వయంభు అనే మరో ప్యాన్ ఇండియా సినిమాలో నటిస్తున్నాడు. రొటీన్ మాస్ స్టైలిష్ సినిమాలు చేసే కళ్యాణ్ రామ్ కూడా బింబిసారా అంటూ మరొక పద్ధతిలో సక్సెస్ అందుకున్నాడు. ఇక మెగా హీరో సాయి ధరమ్ తేజ్ విరూపాక్ష సినిమాతో ఏకంగా 100 కోట్ల మార్కెట్ ను టచ్ చేశాడు. నాగచైతన్య కూడా పూర్తిస్థాయిలో లవ్ స్టోరీలను సాఫ్ట్ కథలను పక్కన పెట్టేసి హెవీ ఎమోషన్ తో మాస్ ఎలిమెంట్స్ ఉన్న తండేల్ సినిమాలో నటిస్తున్నాడు. ఇక వరుణ్ తేజ్ కూడా యాక్షన్ స్టైలిష్ కథలను మొన్నటివరకు బాగానే చేశాడు. కానీ అవి రివర్స్ అయ్యాయి. దీంతో ఇప్పుడు అతను మట్కా అనే కథతో ఊర మాస్ ఫ్లేవర్ ను టచ్ చేస్తున్నాడు.ఇలా శర్వానంద్ రేంజ్ లో ఉన్న హీరోలు అందరూ కూడా మట్టి వాసనను టచ్ చేయడం లేదంటే ఏదైనా థ్రిల్లర్ హారర్ కంటెంత్ ఉన్న కథలను సెలెక్ట్ చేసుకునే ప్రయత్నం చేస్తున్నారు. కానీ శర్వా మాత్రం లోకల్ మాస్ ఆడియెన్స్ ను టచ్ చేసే కథలను సెలెక్ట్ చేసుకోవడం లేదు. ఆ మధ్య ఒకే ఒక జీవితం అనే సినిమాతో సైన్స్ ఫిక్షన్ బ్యాక్ డ్రాప్ ను టచ్ చేసినప్పటికీ



అందరికి కనెక్ట్ కాలేకపోయింది. ఇక ఇప్పుడు శర్వానంద్ 36వ సినిమా బైక్ రేసింగ్ నేపథ్యంలో రాబోతుంది. ఇలాంటి కథలు అంత ఈజీగా క్లిక్ కావు. ఆడియెన్స్ కు బైక్ రేసింగ్ స్టైలిష్ యాక్షన్ కథలు రొటీన్ అయిపోయాయి. ఇలాంటి కథలు బాలీవుడ్ లో ఇప్పటికే చాలా సినిమాలు వచ్చాయి. ఇలాంటి వాటిలో ఫ్యామిలీ ఎమోషన్స్ లేదంటే, సాడ్ లవ్ స్టోరీ దాని బ్యాగ్రౌండ్ లో బైక్ రేసింగ్ ఉండడం కామన్. అలాగే అప్పటివరకు ఏదో కోల్పోయిన హీరో మళ్ళీ తన పాత జీవితంలోకి రావడం అనే పద్ధతిని చాలా సినిమాలలో వాడేసారు. అందులో సైఫ్ అలీ ఖాన్ తర రమ్ పమ్ అనే సినిమా ఒకటి. అయితే ఇలాంటి సినిమాలు ఎమోషన్ క్లిక్కయితే మాత్రం ఇప్పట్లో అవార్డులు అందుకుంటాయేమో.. కానీ కలెక్షన్స్ రావు అనేలా కామెంట్స్ వస్తున్నాయి. శర్వా తన పాత్రల విషయంలో ఇంకా చాలా మార్పులు చేయాల్సింది. ఇప్పటివరకు అతనిలో ఒకే తరహా నటుడు కనిపించాడు అనే కామెంట్ ఉంది. కాబట్టి ఆ తర్వాత కథలు సెలెక్ట్ చేసుకుంటే క్యారెక్టర్ డిఫరెంట్ గా ఉండేలా చూసుకుంటే బెటర్ అనే విధంగా సోషల్ మీడియాలో కామెంట్స్ వినబడుతున్నాయి.

## సరికొత్త ప్రపంచ రికార్డు ముంగిట చహల్.. ఎవరికీ సాధ్యం కాని రీతిలో!

ఐపీఎల్-2024లో మరో ఆసక్తికర పోరుకు రంగం సిద్ధమైంది. చండీగఢ్‌లోని ముల్లన్‌పూర్ వేదికగా పంజాబ్ కింగ్స్- రాజస్తాన్ రాయల్స్‌తో తలపడనుంది. ఇరు జట్ల మధ్య శనివారం మ్యాచ్ జరుగనుంది.ఇక వరుసగా నాలుగు విజయాల తర్వాత గుజరాత్ టైటాన్స్ చేతిలో ఓటమి రుచి చూసిన రాజస్తాన్.. తిరిగి విజయాల బాట పట్టాలని పట్టుదలగా ఉండగా.. వరుస పరాజయాలతో చతికిలపడ్డ పంజాబ్ సొంత మైదానంలో సత్తా చాటాలని ఉవ్విళూర్లుతోంది. ఈ క్రమంలో ఇరు జట్ల మధ్య పోరు మరింత రసవత్తరంగా మారనుంది.ఇక పంజాబ్ కింగ్స్‌తో మ్యాచ్ నేపథ్యంలో రాజస్తాన్ రాయల్స్ స్టార్ స్పిన్నర్ యుజువేంద్ర చహల్ ప్రపంచ రికార్డు ముంగిట నిలిచాడు. ఈ మ్యాచ్‌లో గనుక అతడు మూడు వికెట్లు తీస్తే ఐపీఎల్ చరిత్రలో 200 వికెట్లు తీసిన తొలి బౌలర్‌గా చరిత్ర సృష్టిస్తాడు.చహల్ ఇప్పటి వరకు 157 ఐపీఎల్ మ్యాచ్‌లలో కలిపి 197 వికెట్లు పడగొట్టాడు. కాగా ముంబై ఇండియన్స్ ద్వారా 2011లో ఐపీఎల్‌లో అడుగుపెట్టిన ఈ మణికట్టు స్పిన్నర్.. 2014 నుంచి రాయల్ చాలెంజర్స్ బెంగళూరుకు సుదీర్ఘకాలం పాటు ఆడాడు.అయితే, 2022 మెగా వేలానికి ముందు ఆర్సీబీ చహల్‌ను విడుదల చేయగా.. రాజస్తాన్ రాయల్స్ సొంతం చేసుకుంది. ఇక ప్రస్తుతం ఐపీఎల్-2024లో రాజస్తాన్ తరఫున ఇప్పటి వరకు ఐదు మ్యాచ్‌లు ఆడిన చహల్ 10 వికెట్లు పడగొట్టాడు.ఇదిలా ఉంటే.. పంజాబ్ కింగ్స్‌పై యుజువేంద్ర చహల్‌కు మంచి రికార్డు ఉంది. ఇప్పటి వరకు ఆ జట్టుతో 19 మ్యాచ్‌లు ఆడిన చహల్ 29 వికెట్లు తీశాడు. ఇదిలా ఉంటే.. క్యాష్ రిచ్ లీగ్ పదిహేడో ఎడిషన్‌లో సత్తా చాటి టీ20 ప్రపంచకప్-2024 ఆడే భారత జట్టులో చోటు దక్కించుకోవాలని చహల్ పట్టుదలగా ఉన్నాడు.ఇక రాజస్తాన్ రాయల్స్ ఈ సీజన్‌లో ఇప్పటి వరకు ఆడిన ఐదు మ్యాచ్‌లలో నాలుగు గెలిచి పాయింట్ల పట్టికలో అగ్రస్థానంలో కొనసాగుతుండగా.. పంజాబ్ కింగ్స్ ఐదింట కేవలం రెండు మాత్రమే గెలిచి ఎనిమిదో స్థానంలో ఉంది.



# హైదరాబాద్‌లో ఘోర రోడ్డుప్రమాదం.. ఇద్దరు మృతి



హైదరాబాద్ : హైదరాబాద్ నగరంలో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది. వనస్థలిపురం పోలీసు స్టేషన్ పరిధిలోని గుర్రంగూడ ఎక్స్ రోడ్డు వద్ద వేగంగా వచ్చిన ఓ కారు అదుపుతప్పింది. దీంతో ఆగి ఉన్న కారును ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో ఇద్దరు వ్యక్తులు అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోగా, మరో ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు.సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. మృతదేహాలను స్వాధీనం చేసుకున్నారు. క్షతగాత్రులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించారు. అతివేగమే ప్రమాదానికి కారణమని పోలీసులు తేల్చారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేపట్టారు.

# రాజస్థాన్‌లో కాంగ్రెస్‌కు ఎదురుదెబ్బ..

## పార్టీని వీడిన వందలాది కార్యకర్తలు



జైపూర్: రాజస్థాన్‌లో కాంగ్రెస్ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. నాగౌర్ లోక్‌సభ నియోజకవర్గంలో సుమారు 400 మంది కార్యకర్తలు ఆ పార్టీని వీడారు. శుక్రవారం కాంగ్రెస్ ప్రాథమిక సభ్యత్వానికి వారు రాజీనామా చేశారు. దీంతో పార్టీ సంక్షోభంలో కూరుకుపోయిందని కాంగ్రెస్ వర్గాలు తెలిపాయి.కాగా, రాష్ట్రీయ లోక్‌తాంత్రిక్ పార్టీ (ఆర్ఎల్‌పీ)తో కాంగ్రెస్ పార్టీ పొత్తు పెట్టుకుంది. నాగౌర్ ఎంపీ, ఆర్ఎల్‌పీ చీఫ్ హనుమాన్ బేనివాల్‌ను కాంగ్రెస్ పార్టీ ఇక్కడ పోటీకి దింపింది. అయితే కాంగ్రెస్ నేతలు దీనిని తీవ్రంగా వ్యతిరేకించారు. పార్టీకి గట్టి పట్టున్న నాగౌర్ స్థానంలో హనుమాన్ బేనివాల్‌ను పోటీకి దించడంపై మండిపడ్డారు.మరోవైపు నాగౌర్ బీజేపీ అభ్యర్థి జ్యోతి మిర్ధాకు అనుకూలంగా ప్రచారం చేశారని కాంగ్రెస్ నేతలపై బెనివాల్ ఆరోపించారు. ఈ నేపథ్యంలో మాజీ ఎమ్మెల్యే భరరామ్, కుచేరా మునిసిపాలిటీ చైర్‌పర్సన్ తేజ్‌పాల్ మిర్ధా, సుఖరామ్ దొడ్వాడియాలను ఆరేళ్ల పాటు కాంగ్రెస్ నుంచి సస్పెండ్ చేశారు. దీంతో నాగౌర్‌లోని కాంగ్రెస్ కార్యకర్తల్లో కలకలం రేగింది. ముగ్గురు కాంగ్రెస్ నేతల సస్పెన్షన్‌పై నిరసన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో వందలాది మంది కాంగ్రెస్ కార్యకర్తలు ఆ పార్టీ సభ్యత్వానికి రాజీనామా చేశారు.కాగా, ఇదంతా బీజేపీ చేస్తున్న ప్రచారమని, అంతా బూటకమని కాంగ్రెస్ నేత వరుణ్ పురోహిత్ ఆరోపించారు. రాజీనామా చేసినట్లుగా చెబుతున్న గుంపులో ఉన్న వాళ్లు ఎప్పుడూ కూడా కాంగ్రెస్‌లో పార్టీలో లేరని అన్నారు.

# రేవంత్‌కు ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు : మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి

హైదరాబాద్ : తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ధన సేకరణ మీద ఉన్నంత ధ్యాస.. ధాన్యం సేకరణ మీద లేదు అని బీఆర్ఎస్ మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి విమర్శించారు. రూ. 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగిందని ఆయన ఆరోపించారు. తెలంగాణ భవన్‌లో జీవన్ రెడ్డి మీడియాతో మాట్లాడారు.ఐఎన్‌సీ అంటే ఇండియన్ నేషనల్ కరప్షన్ పార్టీ అని మాజీ ఎమ్మెల్యే జీవన్ రెడ్డి అన్నారు. రేవంత్ రెడ్డిది స్కీమ్‌ల పాలన కాదు అని స్కామ్‌ల పాలన అని విమర్శించారు. గత ప్రభుత్వ హయాంలో కేసీఆర్ 7,429 కొనుగోలు కేంద్రాలు పెడితే.. ఇప్పుడు రేవంత్ రెడ్డి 5 వేల దాకా మాత్రమే పెట్టారు. దీంతో రైతులు ఆగమై పోతున్నారు. ధన సేకరణ మీద పెట్టిన దృష్టి ధాన్యం సేకరణ మీద కాంగ్రెస్ ప్రభుత్వం పెట్టడం లేదు. కాంగ్రెస్ అంటేనే కరప్షన్ పార్టీ. ఫాదర్ ఆఫ్ ద కరప్షన్ పార్టీ ఏదంటే అది కాంగ్రెస్ పార్టీనే అని జీవన్ రెడ్డి ధ్వజమెత్తారు.కాంగ్రెస్ పార్టీ సీఎం రేవంత్ రెడ్డి 420 స్కీములు డిసెంబర్ 9 కే ఇస్తామని చెప్పి డైవర్ట్ చేస్తున్నాడు. ఇప్పుడు ఇంకో 25 పథకాలు ఇస్తామని అంటున్నారు. కాంగ్రెస్ పార్టీ పథకాలు మరిచిపోయేలా రేవంత్ చేష్టలు ఉన్నాయి. రాహుల్ గాంధీ,రేవంత్ రెడ్డి పేరిట ఆర్ఆర్ టాక్స్ వసూలు చేస్తున్నారు. కాంగ్రెస్ హయాంలో 1450 కోట్ల వడ్ల కుంభకోణం జరిగింది. 35 లక్షల మెట్రిక్ టన్నులు అమ్ముకున్నారు. రూ. 2183 మద్దతు ధర ఉంటే రూ. 1900 కే అమ్మారు. ఎమ్మెస్పీ కంటే తక్కువ ధరకు అమ్మారు.




ఈ గ్లోబల్ టెండర్లు ఆంధ్రవాళ్లకు వచ్చినయి. ఈ గ్లోబల్ టెండర్లలో సీఎం రేవంత్ రెడ్డి, మంత్రుల వాటా ఎంతో చెప్పాలని జీవన్ రెడ్డి డిమాండ్ చేశారు.ఈ వడ్ల స్కామ్ మీద సీబీఐ, ఈడీ సుమోటోగా కేసు నమోదు చేసి ఎంక్వయిరీ వేయాలన్నారు జీవన్ రెడ్డి. దీని మీద మేం కూడా సీబీఐ ,ఈడీకి లెటర్ రాస్తామన్నారు. బీజేపీ కూడా దీని మీద నోరు మెదపడం లేదు బీజేపీ వాళ్ళ వాటా కూడా ఎంతో చెప్పాలన్నారు. కేసీఆర్ ప్రభుత్వంలో ప్రతి ఊరిలో కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేసి వడ్లు కొన్నాం. కానీ రేవంత్ రెడ్డి రౌడీయిజం చేస్తున్నారు. ఈ రాష్ట్రంలో, దేశంలో అప్రకటిత ఎమర్జెన్సీ కొనసాగుతోంది. హస్తం అంటే అవినీతి నేస్తం అని జీవన్ రెడ్డి మండిపడ్డారు.

# ఖమ్మం జిల్లాలో ఫోన్ ట్యాపింగ్ ప్రకంపనలు



ఖమ్మం, ఏప్రిల్ 13 న్యూస్ పల్స్) ఫోన్ ట్యాపింగ్.ఈ పేరు వింటేనే ఒళ్లు జలదరిస్తోంది. మన ఫోన్ నుంచి మనం వేరొక వ్యక్తితో మాట్లాడిన మాటలు బహిర్గతమైతే! అమ్మో వినడానికే భయమేస్తోంది. రాష్ట్రంలో నిన్న మొన్నటి వరకు అధికారంలో ఉన్న గులాబీ పార్టీ నేతలు అధికారాన్ని అడ్డం పెట్టుకుని వెలగబెట్టిన నీచపు వ్యవహారం ఇది. ఇప్పుడు రాష్ట్రంలో రాజకీయ సంచలనం రేకెత్తిస్తున్న ఈ విశృంఖల చర్య ఖమ్మం జిల్లాపైనా పడగ విప్పింది. అవును ఇది నిజం. కొందరు బీఆర్ఎస్ జిల్లా నేతలను తమ అదుపాజ్ఞల్లో ఉంచుకునేందుకు జిల్లాకు చెందిన ఓ కీలక నేత సైతం ఈ అస్త్రాన్ని వినియోగించారంటే ఆశ్చర్యం కలుగక మానదు. అసెంబ్లీ ఎన్నికలు ముగిసి రాష్ట్రంలో అధికార మార్పిడి జరిగిన తర్వాత గులాబీ పార్టీ అధికారంలో ఉండగా చేసిన తప్పిదాలు ఒక్కొక్కటిగా బయటికొస్తున్నాయి.తాజాగా తెలంగాణ రాష్ట్ర రాజకీయాల్లోగుబులు రేపుతున్న అంశం ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం. అధికార, ప్రతిపక్షాల నడుమ భగ్గుమంటున్న బర్నింగ్ ఇష్యూ ఇది. ఇందులో రాష్ట్రంలోని కీలక ఉన్నతాధికారుల పాత్ర ప్రముఖంగా తెరపైకి కనిపిస్తుండగా ఆ వెనుక రాజకీయ పెద్దల హస్తం ఎలాగు ఉందనే ఉంది. అయితే సంచలనం కలిగిస్తున్న ఫోన్ ట్యాపింగ్ మూలాలు ఖమ్మం జిల్లాలోనూ బయట పడుతున్నాయి. జిల్లాకు చెందిన నాటి బీఆర్ఎస్ కీలక నేత ఒక పోలీస్ బాస్ ను అడ్డం పెట్టుకుని ఈ ఫోన్ ట్యాపింగ్ బాగోతానికి తెర లేపినట్లు తెలుస్తోంది. జిల్లా కేంద్రంగా పోలీసు శాఖలో ఉన్నతాధికారిగా విధులు నిర్వర్తించిన బోస్ సహాయ సహకారాలతో జిల్లాలోని కొందరు కీలక నేతల ఫోన్లను ట్యాప్ చేసినట్లు గుప్పుమంటోంది. ఖమ్మం జిల్లాలోని నేలకొండపల్లి మండల కేంద్రంగా ఒక వార్ రూమ్ ని ఏర్పాటు చేసుకుని అక్కడి నుంచి తమకు కావాల్సిన వ్యక్తుల ఫోన్ నెంబర్లను ట్యాప్ చేసేందుకు పథక రచన చేసినట్లు తెలుస్తోంది. సదరు పోలీస్ అధికారి అమాత్యునితో తుదికంటా అంటగాగి చివరికి అధికారం కోల్పోయే క్రమంలో ఉద్యోగానికి స్వచ్ఛంద విరమణ ప్రకటించారు.

ఆ అధికారి సాంకేతిక అండదండలతో అమాత్యుడు ఇష్టారీతిన ఫోన్ ట్యాపింగ్ లకు పాల్పడినట్లు తెలుస్తోంది.జిల్లాలో కీలక నేతలుగా వ్యవహరిస్తూ అజేయుడిగా చెప్పుకునే నేతకు కొరగాని కొయ్యల్లా మారిన పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావులతో పాటు రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవి చంద్ర ఫోన్ కూడా ట్యాప్ చేసినట్లు ఆరోపణలు వస్తున్నాయి. నాడు బీఆర్ఎస్ లో కొనసాగిన పొంగులేటి, తుమ్మల ముఖ్యమంత్రి కేసీఆర్ వైఖరిని వ్యతిరేకిస్తూ పార్టీలో అసమ్మతి రాజేశారు. ఈక్రమంలోనే ఈ నేతల ప్రతి కదలికను ఒడిసి పట్టేందుకు ఈ అస్త్రాన్ని ప్రయోగించినట్లు తెలుస్తోంది. పార్టీలో అసమ్మతి రాజేస్తున్న సమాచారాన్ని ఎప్పటికప్పుడు గులాబీ బాస్ కు చేరవేసేందుకు ఈ అస్త్రాన్ని ఖమ్మం కీలక నేత భేషుగ్గా ఉపయోగించుకున్నట్లు తెలుస్తోంది. ఇక వివాద రహితుడుగా, సున్నిత మనస్కుడిగా చెప్పుకునే ఎంపీ వద్దిరాజు వ్యవరాలపైన కూడా ఆ నేత కన్నేసినట్లు స్పష్టం అవుతోంది. అలాగే ఎన్నికలకు ముందు ప్లేటు ఫిరాయిస్తారన్న అనుమానం ఉన్న నాయకులపైన కూడా ట్యాపింగ్ వల విసిరి వారిని బెదిరించి మరీ పార్టీ వీడకుండా అడ్డు తగిలినట్లు స్పష్టం అవుతోంది. ఫోన్ సంభాషణలను అడ్డు పెట్టుకుని వారు పార్టీలో కొనసాగేలా కట్టడి చేసినట్లు తెలుస్తోంది. మొత్తంమీద రాష్ట్రంలో రాజకీయాలను ఓ కుదుపు కుదుపుతున్న ఫోన్ ట్యాపింగ్ వ్యవహారానికి చెందిన విచారణ ఖమ్మం జిల్లాలో ఎవరిని దోషులుగా తేలుస్తుందో వేచి చూడాలి.

# పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం

## ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్



కామారెడ్డి ఏప్రిల్ 13. పార్లమెంట్ ఎన్నికల తర్వాత కేటీఆర్ జైలుకు పోవడం ఖాయం అని. కేటీఆర్ తో పాటు మరికొంత ముఖ్య బిఆర్ఎస్ నాయకులు జైలుకు వెళ్లడం ఖాయమని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహ్మద్ అలీ షబ్బీర్ అన్నారు. ఈ మేరకు కామారెడ్డిలో శనివారం మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ కవిత లిక్కర్ స్కామ్ తో పాటు మరికొన్ని స్కాముల లోభూకంభకోణాలు కూడా బయటపడుతున్నాయని. బి ఆర్ ఎస్ పార్టీలో చాలామంది జైలుకు వెళ్తారు ఫోన్ టాపింగులలో భార్యాభర్తల మాటలు వినడం సిగ్గుచేటని అన్నారు. గత ఎన్నికలలో బి ఆర్ఎస్ పార్టీ పోలీసు ఉన్నత అధికారుల పర్యవేక్షణలో పోలీసు వాహనాలలో డబ్బులు తరలించడం సిగ్గుచేటు అన్నారు. పార్లమెంట్ ఎన్నికల తర్వాత బిఆర్ఎస్ పార్టీ కనుమరుగవుతుందని షబ్బీర్ అలీ జోష్యం చెప్పారు. 10 సంవత్సరాలు బి ఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉండి కూడా రైతులను పట్టించుకోలేదు. కానీ ఇప్పుడు ముసలి కన్నీరు కారుస్తున్నారని విమర్శించారు. రైతులు పండించిన ప్రతి గింజ కాంగ్రెస్ ప్రభుత్వం కొనుగోలు చేస్తుందని. నష్టపోయిన ప్రతి రైతును ప్రభుత్వం ఆదుకుంటుందని ప్రభుత్వ సలహాదారు షబ్బీర్ అలీ రైతులకు భరోసా ఇచ్చారు.

# జైల్లో కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారు : ఆప్ ఎంపీ సంజయ్ సింగ్

తీహార్ జైల్లో ఢిల్లీ ముఖ్యమంత్రి అర్వింద్ కేజ్రీవాల్‌ను వేధిస్తున్నారని ఆమ్ ఆద్మీ పార్టీ ఎంపీ సంజయ్ సింగ్ ఆరోపించారు. ప్రధాని నరేంద్రమోదీ, కేంద్ర ప్రభుత్వం సూచనల ఆధారంగా కేజ్రీవాల్‌కు భారత రాజ్యాంగం కల్పించిన ప్రాథమిక హక్కులను హరిస్తున్నారని విమర్శించారు. శనివారం ఉదయం ఢిల్లీలో సంజయ్ సింగ్ ప్రెస్ కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసి మాట్లాడారు.జైలు మాన్యువల్ ప్రకారం.. ములాఖత్‌కు వచ్చిన వారిని జైల్లో ఉన్న వ్యక్తి ముఖాముఖి కలుసుకునేందుకు తీహార్ జైలు పరిపాలనా యంత్రాంగం అనుమతి ఇచ్చిందని, కానీ కేజ్రీవాల్ విషయంలో మాత్రం అందుకు విరుద్ధంగా నడుచుకుంటున్నారని సంజయ్ సింగ్ ఆరోపించారు. అర్వింద్ కేజ్రీవాల్ సతీమణి సునీతా కేజ్రీవాల్ తన భర్తను ముఖాముఖి కలవాలని దరఖాస్తు పెట్టకుంటే జైలు అధికారులు అనుమతించలేదని, కిటికీ గుండా మాట్లాడుకోవాలని సూచించారని ఆయన తెలిపారు.కరుడుగట్టిన నేరగాళ్లకు కూడా వాళ్లను కలిసేందుకు వచ్చిన వారితో ముఖాముఖి మాట్లాడేందుకు అనుమతిస్తారని, కేజ్రీవాల్ విషయంలో ఎందుకు అనుమతించరని సంజయ్‌సింగ్ ప్రశ్నించారు. కేజ్రీవాల్‌ను మానసికంగా కుంగదీయాలనేది కేంద్ర ప్రభుత్వం కుట్ర అని ఆయన ఆరోపించారు.

# బాల రామయ్యకు సూర్యాభిషేకం



లక్నో, ఏప్రిల్ 13న్యూస్ పల్స్) అయోధ్యలో కొలువు దీరిన బాల రాముడికి తన కిరణాలతో సూర్యుడే స్వయంగా తిలకం దిద్దాడు. ఈ సూర్య తిలక్ కార్యక్రమాన్ని దిగ్విజయంగా నిర్వహించారు. అయోధ్యలో రామ మందిర నిర్మాణం చేపట్టినప్పుడే శ్రీరామ నవమి నాడు సూర్య కిరణాలు. రామ్ లల్లా విగ్రహం నుదుటి భాగంలో ప్రసరించేటట్లు ఆలయాన్ని నిర్మించారు. త్వరలో శ్రీరామ నవమి రానున్న నేపథ్యంలో బాల రామయ్యకు సూర్యాభిషేకం రిహార్సల్స్‌ను నిర్వహించారు. అది దిగ్విజయంగా జరగడంతో ఆలయ అర్చకులు, అధికారులు హర్షం వ్యక్తం చేశారు.సాధారణ రోజుల్లో బాల రాముడికి సూర్యాభిషేకం ఉండదు. సూర్య కిరణాలు ఆయన నుదుటిని తాకవు. అయితే శ్రీరామ నవమి నాడు?బాల రామయ్యను దర్శించుకోవడమే కాకుండా ఆయనను స్పృశించే భాగ్యం కూడా సూర్య భగవానుడికి దక్కుతుంది. మనం రెండు బాక్సుల్లో సాధారణ రోజుల్లో రామ్ లల్లా విగ్రహానికి జరిగే సేవలను, శ్రీరామ నవమి లాంటి ప్రత్యేక పర్వ దినాల్లో బాల రామయ్యకు సూర్య తిలకం ప్రసరించే దృశ్యాలు కనువిందు చేశాయి.ఏప్రిల్ 17న శ్రీరామ నవమి రాబోతోంది. ఆ సందర్భంగా సూర్య భగవానుడి కిరణాలు బాల రామయ్య ఫాల భాగాన్ని తాకుతాయా లేదా అనే అంశంపై అయోధ్య ఆలయ అధికారులు ఇవాళ నిర్వహించిన రిహార్సల్స్ విజయవంతమయ్యాయి. ఇది తమలో ఆత్మ విశ్వాసాన్ని పెంపొందించిందని రామ మందిరంలో దర్శన విభాగ ఇన్‌చార్జి గోపాల్ జీ చెప్పారు. ఇక శ్రీరామ నవమి నాడు మధ్యాహ్నం 12 గంటలకు బాల రాముడి నుదుటిని సూర్య కిరణాలు తాకుతాయని ఆయన తెలిపారు.ప్రతి సంవత్సరం శ్రీరామ నవమి నాడు రామ్ లల్లా విగ్రహాన్ని సూర్య తిలకంతో అలంకరించేందుకు రూపొందించిన ఒక ప్రత్యేకమైన శాస్త్రీయ వ్యవస్థ. దీనిని ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఆస్ట్రోఫిజిక్స్ బెంగళూరు సహకారంతో ఆప్టికా రూపొందించిన ప్రాజెక్ట్. ఖచ్చితమైన లెన్స్‌లు, మిర్రర్‌లతో కూడిన ప్రత్యేకమైన డిజైన్‌ను తీర్చిదిద్దారు. ఈ మూలకాలు సహజ సూర్యరశ్మిని ఉపయోగించుకుంటాయి. ఈ శుభ సందర్భంలో దానిని దైవిక చిహ్నంగా మారుస్తాయి. ఈ వ్యవస్థ సూర్యకాంతి కిరణాన్ని రామ్ లల్లా నుదుటిపైకి మళ్లిస్తుంది. పూజ్యమైన 'సూర్య తిలకం'ని పూజ్యత వేడుకలకు చిహ్నంగా సృష్టిస్తుంది. మూడు నుండి నాలుగు నిమిషాలు, దాదాపు ఆరు నిమిషాల వరకు ఈ అద్భుత దృశ్యాన్ని తిలకించవచ్చు.

## 'కోటి ప్రభుత్వ ఉద్యోగాలు.. మహిళలకు లక్ష రూపాయలు'

పాట్నా: బిహార్‌లో లోక్‌సభ ఎన్నికల కోసం రాష్ట్రీయ జనతాదళ్ (ఆర్జేడీ) మేనిఫెస్టోను ప్రకటించింది. ఆర్జేడీ వ్యవస్థాపకుడు లాలూ యాదవ్ కుమారుడు, బిహార్ మాజీ డిప్యూటీ సీఎం తేజస్వీ యాదవ్ శనివారం పార్టీ ఎన్నికల మేనిఫెస్టోను విడుదల చేశారు.ఆర్జేడీ సీనియర్ నేతల సమక్షంలో 'పరివర్తన్ పత్ర' (మేనిఫెస్టో) విడుదల చేసిన తేజస్వీ యాదవ్, తమ పార్టీ దేశంతోపాటు బిహార్ ప్రజలకు 24 వాగ్దానాలు చేస్తోందని చెప్పారు. '2024 కోసం 24 'జన్ వచన్' (ప్రజా వాగ్దానాలు) తెచ్చాం. ఈ 24 'జన్ వచన్'లు నెరవేరుస్తాం' అన్నారు.కేంద్రంలో 'ఇండియా' కూటమి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తే, మెరుగైన కనెక్టివిటీ కోసం బిహార్‌లో ఐదు కొత్త విమానాశ్రయాలు నిర్మిస్తామని తేజస్వీ యాదవ్ చెప్పారు.

# ఉద్యోగుల రిటైర్మెంట్ లో మార్పులు

హైదరాబాద్, ఏప్రిల్ 13 (న్యూస్ పల్స్) తెలంగాణ ప్రభుత్వం ఉద్యోగుల వయో పరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకుంటున్నట్లు తెలుస్తోంది. ఈమేరకు అధికారులు ప్రాథమికంగా కసరత్తు చేస్తున్నట్లు సమాచారం. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఉద్యోగుల వయోపరిమితిని 61 ఏళ్లకు పెంచిన విషయం తెలిసింది. దీంతో మూడేళ్లపాటు రిటైర్మెంట్లు నిలిచిపోయాయి. గత మార్చి 30 నుంచే మళ్లీ ఉద్యోగ విరమణలు ప్రారంభమయ్యాయి. గత ప్రభుత్వ నిర్ణయంపై నిరుద్యోగులు తీవ్ర నిరసన తెలిపారు. అయినా కేసీఆర్ సర్కార్ తన నిర్ణయాన్ని కొనసాగించింది.ఇక రేవంత్ సర్కార్ ఉద్యోగుల వయోపరిమితి విషయంలో కీలక నిర్ణయం తీసుకోబోతోంది. కేసీఆర్ సర్కార్ నిర్ణయాన్ని కొనసాగిస్తూనే ఉద్యోగ ఖాళీలు పెంచేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా ఉద్యోగుల వయో పరిమితి 61 ఏళ్లు లేదా 33 ఏళ్లుగా ఉండేలా కసరత్తు చేస్తోంది. ఏది ముందు అయితే దానిని పరిగణనలోకి తీసుకునేలా అధికారులు కసరత్తు చేస్తున్నారు. చిన్న వయసులో ఉద్యోగాలు సాధించినవారు 61 ఏళ్ల నిబంధన కారణంగా 33 ఏళ్లకుపైగా ఉద్యోగాలు చేస్తున్నారు. ఈ నేపథ్యంలో పలు శాఖల్లో ఖాళీలు ఏర్పడడం లేదు. దీంతో రేవంత్ సర్కార్ ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.ఎన్నికల సమయంలో అధికారంలోకి వచ్చిన ఏడాదిలో 2 లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ హామీ ఇచ్చింది. ఈమేరకు అధికారంలోకి వచ్చింది. ఇప్పటికే గత ప్రభుత్వం ఇచ్చిన నోటిఫికేషన్లకు సంబంధించిన పరీక్ష ఫలితాలను ప్రకటించి నియామక పత్రాలు అందించింది. ఈ పోస్టులను రేవంత్ సర్కార్ తన ఖాతాలోనే వేసుకుంది. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో 35 వేల ఉద్యోగాలు భర్తీ చేశామని ప్రచారం చేసుకుంటోంది. గ్రూప్?1, 2, 3, 4 నోటిఫికేషన్ల ద్వారా మరో 15 వేల వరకు పోస్టులు భర్తీ చేసే అవకాశం ఉంది. మొత్తంగా 60 వేల పోస్టులు మాత్రమే భర్తీ కానున్నాయి. ఇంకా 1.40 లక్షల పోస్టులకు కొత్తగా నోటిఫికేషన్ ఇవ్వాల్సి ఉంది. ఈ నేపథ్యంలో వివిధ శాఖల్లో ఖాళీలను గుర్తించడంతోపాటు, రిటైర్మెంట్లు పెంచే విధంగా నిబంధనలు సవరించాలని భావిస్తోంది.ఉద్యోగుల రిటైర్మెంట్ నిబంధనలపై త్వరలోనే కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీలో బిల్లు ప్రవేశపెడుతుందని సమాచారం. ఈమేరకు అధికారులు కసరత్తు చేస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది. మరి ఈ నిర్ణయంపై ఉద్యోగుల నుంచి కూడా ఎలాంటి వ్యతిరేకత వచ్చే అవకాశం ఉండదని ప్రభుత్వం భావిస్తోంది.

# బోగస్ ఓట్ల ఆరోపణపై స్పందించిన ఓవైసీ

హైదరాబాద్: హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గంలో ఆరు లక్షల బోగస్ ఓట్లు ఉన్నట్లు బీజేపీ అభ్యర్థి కే మాధవీ లత ఆరోపించారు. ఆ ఆరోపణలను ఎంఐఎం ఎంపీ అసదుద్దీన్ ఓవైసీ ఖండించారు. ఓటరు జాబితా గురించి ఎన్నికల సంఘం చర్యలు తీసుకుంటుందని అన్నారు. అందులో తన పాత్ర ఏమీ లేదన్నారు. ఓటరు జాబితాలో కొత్త పేర్లను జోడించడం, తుది ఓటర్ల జాబితాను ప్రకటించడం లాంటివన్నీ ప్రతి ఏడాది ఎన్నికల సంఘం చూసుకుంటుందన్నారు. ఈసీకి తానేమీ హెడ్‌ను కాదు అని ఓవైసీ అన్నారు. బోగస్ ఓట్లతో ఓవైసీ గెలుస్తారని మాధవీ లత కామెంట్ చేసిన నేపథ్యంలో ఓవైసీ స్పందించారు. బోగస్ ఓట్లు అంటే అది ఎన్నికల సంఘాన్ని అవమానించడమే అవుతుందని అన్నారు. ఇలా మాట్లాడి హైదరాబాదీ ఓటర్లను అవమానిస్తున్నారని, ఇక్కడ దళిత, వెనుకబడి, మైనార్టీ ముస్లింలు, క్రిస్టియన్ ఓటర్లు ఉన్నారని, అందరి ఓట్లతోనే ఎంఐఎం విజయం సాధిస్తోందన్నారు.



# బీజేపీ లోక్‌సభ ఎన్నికల మేనిఫెస్టో రిలీజ్‌కు ముహూర్తం ఖరారు..!

దేశంలో లోక్‌సభ ఎన్నికల హడావుడి ఊపందుకుంది. ప్రధాన పార్టీలు ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. ఓటర్లను ఆకర్షిచేందుకు రకరకాల హామీలు ఇస్తున్నాయి. ఇక ప్రస్తుతం అధికారంలో ఉన్న బీజేపీ మూడోసారి కేంద్రంలో అధికారం చేపట్టి హ్యాట్రిక్ కొట్టాలని భావిస్తోంది. ఇందులో భాగంగానే తన ప్రచారాన్ని ముమ్మరం చేసింది. ప్రధాని మోదీ దేశవ్యాప్తంగా రోడ్‌షోలు, సభలు నిర్వహిస్తున్నారు. ఈ పదేళ్లలో చేసిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ప్రజలకు వివరిస్తున్నారు.ఇక ఇప్పుడు కమలం పార్టీ లోక్‌సభ ఎన్నికలకు మేనిఫెస్టో రిలీజ్ చేసేందుకు సిద్ధమైంది. ఇందుకు ముహూర్తం కూడా ఖరారు చేసినట్లు విశ్వసనీయ వర్గాల ద్వారా తెలిసింది. ఆదివారం అంటే ఏప్రిల్ 14వ తేదీన 'సంకల్ప్ పత్ర' పేరుతో మేనిఫెస్టో విడుదల చేయనున్నట్లు సదరు వర్గాలు తాజాగా వెల్లడించాయి. ప్రతిపక్ష పార్టీ కాంగ్రెస్ ఇప్పటికే లోక్‌సభ ఎన్నికలకు 'న్యాయ పత్ర' పేరుతో మేనిఫెస్టో రిలీజ్ చేసిన విషయం తెలిసిందే. దీనికి ధీటుగా బీజేపీ రేపు మేనిఫెస్టోను విడుదల చేయనుంది. ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ, పార్టీ జాతీయ అధ్యక్షుడు జేపీ నడ్డా, హోం మంత్రి అమిత్ షా, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్ తదితర బీజేపీ పెద్దలు ఈ సంకల్ప పత్రాన్ని రిలీజ్ చేయనున్నట్లు సదరు వర్గాలు వెల్లడించాయి.



EDITED, PRINTED, PUBLISHED AND OWNED BY PERUMALLA CHENNAKESHAVULU PRINTED AT UTTEJETHA PRINTERS,H. NO: 46/801BHUDHAWARPETA, KURNOOL DIST,-518001, ANDHRA PRADESH, INDIA . PUBLISHED AT. H.NO 43/217A, NR PETA, KURNOOL DIST, ANDHRA PRADESH, INDIA. EDITOR PERUMALLA CHENNAKESHAVULU RNI NO: APTEL 2020/80757